ఆంధ్ర పత్రికి చందా వివరం

	వీజెంటుద్వారా రు న పై.	పోస్టుద్వారా రు న పై.
సాధారణ దినములలో పత్రిక	0-38	—
ఆదివారపు పత్రిక	0-13	—
ఒక నెల	2-65	2-75
3 నెలలు (ముందుగా చెల్లించిన వారికి)	7-75	8-00
6 నెలలు ,, ,,	15-50	16-00
ఒక సంవత్సరం ,, ,,	31-00	32-00

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 74

సోమవారం 15-6-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు : 8 పైసలు

ఫిలిప్స్
రేడియోలు, బల్బులు,
ట్యూబ్ లైట్లు, యాంప్లిఫయర్లకు
మోడరన్ ఆటో స్టోర్సు,
గవర్నరుపేట, విజయవాడ-2.
(పోస్టాఫీసు రోడ్ - సమీపాన;
(H.O.) కార్పెంటు రోడ్ - రాజమండ్రి-1)

విజయవాడ వించిపేటలో ఘోరమైన మరొక అగ్నిప్రమాదం

300 నివాసాలు దగ్ధం: పహారా సాగిస్తున్న ఉద్యోగుల దిగ్భ్రమ

ప్రజల దయనీయ పరిస్థితి: స్త్రీల ఆక్రందనం: బాల బాలికల రోదనం

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధి) విజయవాడ, జూన్ 14:

నేటి మధ్యాహ్నం వించిపేట, మాయాబజార్ ప్రాంతాలలో మరో అగ్ని ప్రమాదము సంభవించిన ఫలితముగా రెండుమూడు వందలకుపైగా ఇళ్ళు దగ్ధమైపోయాయి.

గత బుధవారమునుండి విజయవాడలో సంభవించిన నాల్గవ అగ్నిప్రమాదమిది. సరిగా 12-30 గంటలకు అగ్నిప్రమాదము సంభవించింది. పెద్దగా గాలి వీచుచున్నందున మంటలు నలువైపుల వ్యాపించాయి. అగ్నిమాపకదళము వారు వెంటనే అగ్నిమాపక యంత్రాలతో వించిపేట, మాయాబజారుప్రాంతాలకు వెళ్ళి మంటలను ఆర్పుటకు ప్రయత్నించారు. దగ్గరిలో నీరు దొరకనందున మంటలను ఆర్పడము ప్రారంభించుటకు కొంత వ్యవధి తీసుకున్నది.

పోలీసు ఇన్ స్పెక్టరు జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ అదనపు ఐ. జి. శ్రీ శివకుమారలాల్ సబ్-కలెక్టర్ శ్రీ యం. వి. రామనన్, తదితర సీనియర్ అ[illegible] మంటలను ఆర్పే కార్యక్రమాన్ని తనిఖీచేసేనిమిత్తము వెంటనే వించిపేటకు వెళ్లారు. పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు డాక్టర్ జి. ఎస్. రాజు, డా॥ టి. వి. ఎస్. చలపతిరావు యం. యల్. ఎ. తదితర కాంగ్రెసు నాయకులు కూడా అగ్నిప్రమాద ప్రాంతాలను సందర్శించారు.

నేడు సంభవించిన ప్రమాదాలు ప్రజలకంటే అధికారులనే ఎక్కువగా దిగ్భ్రాంతులను చేశాయి. ఎందుకంటే గత 24 గంటల్లో ఇల్లాంటి దుస్సంఘటనలు జరుగకుండా చూచేందుకు పోలీసు గస్తీ, పహారా ఏర్పాట్లు అధికము చేయబడినవి. నగరవాసులు నిస్పృహపూరితులై వున్నారు. చేయగలిగింది ఏమీలేక దైవాధీనమని చెప్పి ఊరుకున్నారు.

"కాలిపోతున్న ఇళ్లల్లోంచి సామానులను బయట చేరవేసుకుంటున్న దృశ్యాలు, స్త్రీలు, పిల్లల హాహారాలు వింటూవుంటే హృదయ విదారకముగా వున్నట్లు" మా ప్రత్యేక ప్రతినిధి వ్రాస్తున్నారు. "ఆ దుండగుడు కనబడితే ఈ మంటల్లో పడేద్దుము" అని అగ్నిప్రమాదానికి గురియైన ఒక వృద్ధుడు అరవడము వినిపించింది.

అగ్నిమాపక దళంవారు మంటల నార్పుతుండగా పొరుగు ప్రాంతాలలోనివారు తమ తమ ఇండ్లలోని సామానులను బయట బజార్లలోకి చేరవేసుకోవడం ప్రారంభించారు. వించిపేట అగ్నిప్రకరణం వార్త క్షణంలో పట్టణమంతా వ్యాపించింది.

కొన్ని డజన్లమంది స్త్రీలు, పురుషులు—ఎక్కువమంది కార్మికులు—నిండున్నూ, అగ్నిప్రమాదానికి లోనైన వించిపేటలోని తమ ఇండ్లకు పరుగెత్తారు. బహుశా జీవనోపాధి కోసం పనిచేసే నిమిత్తము వారు పట్టణంలో మరోచోటికి పోయివుండవచ్చు. వించిపేట ప్రాంతంనుండి పెద్దగా పొగలేవడం చూచిన పై కార్మికులు తమ చేస్తున్న పనులు మానివేసి తమ ఇండ్లకు పరుగెత్తడం మొదలు పెట్టారు కాని, వారు తమ ఆస్తిపాస్తులను చూడలేకపోయారు. వారు వచ్చేటప్పటికే అన్నీ బూడిదై పోయాయి.

హిందువులు, ముస్లింలు—అన్ని కులాలకు, మతాలకు చెందిన ప్రజలు నిర్వికారులై వారు. నేడు సంభవించిన అగ్నిప్రమాదంలో విశేషమేమనగా దగ్ధమైపోతున్న ఇండ్లనుండి ఒక్క సామానునుకూడా రక్షించుకోవడం సాధ్యపడకపోవడమే. మంటలు ఉధృతంగా వుండటంవల్ల, గాలులు తీవ్రంగా వీస్తున్నందున కాలిపోతున్న ఇండ్ల దరిదాపులకు ఎవ్వరూ పోలేకపోయారు.

విజయవాడ నేటితో సరా?

కొంతకాలం గడిస్తే తప్ప ఎన్ని ఇళ్లు దగ్ధమైనది తెలియదని మంటలు మండుతుండగా అంచనా వేయడము సరిగాదని పోలీసు ఇన్ స్పెక్టరు జనరలు ఆంధ్రపత్రిక ప్రతినిధి వారిని కలుసుకొన్నప్పుడు చెప్పారు.

ఈ నిదేక ఇన్నున్న సమయానికి అగ్నిమాపకదళము మంటలను ఆర్పుటకు నిశ్శ్రద్ధత్నము చేస్తున్నారు. ఒక సమయంలో మంటలు 18 అడుగుల ఎత్తు వరకు లేచినట్లు అగ్నిప్రమాదాన్ని ప్రత్యక్షముగా చూచిన ఒకరు చెప్పారు.

"వేటితో విజయవాడ సరా" అనిపించినట్లు అయిన అన్నారు.

ఇక్కడ మొగల్రాజపురంలో ముత్యాలంపాడు కాలనీలో ఒక కొననవున్న ఒక గుడిసెకు నేటి మధ్యాహ్నం నిప్పు అంటుకున్నది. కాని వెంటనే మంటలను ఆర్పివేశారు. జనము కాలిపోతున్న గుడిసెను పీకివేసి మంటలు వ్యాపించకుండా చేశారు. పోలీసు పహారా, కాంగ్రెసుసంఘాల కావలా వున్నాకూడా ఈ దుస్సంఘటన జరిగింది. విజయవాడకు 20 మైళ్ళ దూరములోని ద్రాక్షారామంలో నిన్న అగ్నిప్రమాదము సంభవించి 40 గుడిసెలు కొన్ని గడ్డివాములు దగ్ధమైనట్లు గత రాత్రి ఇక్కడికి అందిన వర్తమానము ద్వారా తెలిసింది.

తొలి వార్తలు

శుక్రవారంనాడు రాత్రి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి వచ్చి నిన్న అగ్నిప్రమాదాలకు గురియైన ప్రాంతాలను చూచివెళ్ళినతరువాత ప్రజలకు కొంచెము ధైర్యము ఏర్పడింది. ముఖ్యమంత్రి రాకవలన అధికారులకు చురుకు ఎక్కువ అయి అహర్నిశలు జాగ్రత్తగా వుండి పహారా వుంటున్నారు.

ఇళ్లముందు ఇల్లాంటి దుస్సంఘటనలు జరగడానికి వీలులేదని నిన్న ముఖ్యమంత్రి ఉద్యోగులకు, పోలీసు అధికారులకు స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తున్నది. నిరోధక చర్యలను, సహాయచర్యలను వెంటనే తీసుకొనవలసిన అవసరాన్నికూడా ఆయన ఉద్యోగులకు నచ్చచెప్పారు. ముఖ్యమంత్రి రాక వారి చర్యల పర్యవసానముగా కొంత మంచిమార్పు కనబడుతోంది.

ఇరుగు పొరుగు జిల్లాలు పశ్చిమగోదావరి, గుంటూరు, కాకినాడ హైదరాబాద్‌లనుండి అధనముగా పోలీసు బంగాలును రప్పించారు. ప్రస్తుతము 600 మంది పోలీసులు నగరములో అగ్నిప్రమాదాలకు గురియైన ప్రాంతాలలోను, ఇతర కీలకస్థానాల్లోను పహారా వుంటున్నారు. నేడు రేపు మరికొంత పోలీసు బలగం రానున్నది.

ఇవాళ మధ్యాహ్నంవరకు పోలీసులు 151 క్రిమినల్ ప్రొసీజరుకోడ్ క్రింద 48 మందిని అరెస్టుచేశారు. అరెస్టు అయినవారిలో ఇరువర్గాలకు చెందినవారున్నట్లు తెలుస్తున్నది. సాయంత్రములోగా మరికొన్ని అరెస్టులు జరుగవచ్చని అనుకుంటున్నారు

ముఖ్యమంత్రి వెరెవ్వార్తను పురస్కరించుకొని పోలీసు ఇన్‌స్పెక్టరుజనరలు శ్రీ ఎ కె. కె. నంబియార్ ఇవాళ ఉదయం విజయవాడ చేరారు. వెంటనే ఆయన అగ్నిప్రమాదాలు జరిగినప్రాంతాలను, గలాటాకు ఆస్కారమువున్న ఇతరప్రాంతాలను సందర్శించారు. సబ్‌కలెక్టరు శ్రీ యం. వీరరాఘవన్ ఐ. జి. వెంట వున్నారు.

"పరిస్థితిని ప్రశాంతముగా వుంచేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నాము. తగినంత బందోబస్తు ఏర్పాటుచేయడానికి అధనముగా పోలీసులను పిలిపించాము. అంతేగాక పహారా, బందోబస్తు విధులతోసహా

(2 వ పేజీ చూడుడు)



దక్షిణవియత్నాం విదేశాంగమంత్రి శ్రీ ఫాన్ హైక్వాట్ 11-వ తేదీన భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకున్నప్పటి చిత్రం.

ఆసియాలో చైనాకు దీటుగా భారత్ సైనికశక్తి అభివృద్ధి

అమెరికా ఆకాంక్ష: భుట్టో వైఖరి: కాశ్మీర్ సమస్యపై కొత్త బెదిరింపు

రావల్పిండి, జూన్ 14:

"ఆసియాలో చైనాకు ప్రతిగా భారత్‌ను రూపొందించడమే అమెరికా లక్ష్యమంతంగా తోస్తున్నది. వారి ఆశయం నెరవేరుతుందని మీరు అభిప్రాయపడుతున్నారా?" అని నిన్న ఇచ్చట ఒక గోష్ఠిలో ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు పాకిస్తాన్ విదేశాంగమంత్రి సమాధానమిస్తూ అది పాకిస్తాన్‌కు సరాసరి సంబంధించిన విషయంకాదని, అమెరికా ప్రభుత్వంవారి ప్రపంచ విధానాలతో తమకు ప్రత్యక్ష సంబంధం లేదని తమకు సంబంధించిందల్లా పాకిస్తాన్ భద్రతేనని, అమెరికా భారత్‌కు చెయ్యగల సైనికసహాయంవల్ల పాకిస్తాన్ భద్రతకు ఏర్పడగల ఉపద్రవమే తమకు సంబంధించిన అంశమని శ్రీ భుట్టో జవాబిచ్చారు.

శ్రీ భుట్టో విలేఖరులతో మాట్లాడుతూ అమెరికా నిర్ణయంవల్ల ఈ మండలంలో ఉద్రిక్తత పెరగగలదని, కాశ్మీర్‌లో సహా భారత్ పాకిస్తాన్‌ల ప్రధాన వివాదాల పరిష్కారంకూడా దెబ్బ తినగలదని అన్నారు.

నిబంధ విధానమే మారగలదట

అమెరికా నిర్ణయంవల్ల భారత్ మరింత మొండిగా వ్యవహరించి, భారత్—పాకిస్తాన్ వివాదాల పరిష్కారకాశాలను క్షీణింపజెయ్యదా? అని ఒక విలేఖరి అడుగగా శ్రీ భుట్టో జవాబిస్తూ, రక్షణ వ్యవస్థలో సభ్యత్వం సహించే విధానం నిబంధ విధానం అన్నట్లుగా అమెరికా నిర్ణయంవల్ల కొత్త నిర్వచనాలు వస్తవని, ఆసియా, ఆఫ్రికాలలోనేకాక మొత్తం ప్రపంచంలో వివిధరాజ్యాలమధ్య బలాబలాల స్థితికూడా మారిపోగలదనిఅన్నారు.

ఆసియాలో చైనాకు పోటీగా భారత్‌ను తయారుచెయ్యడం అమెరికా అభిమతంకాదా? అని ఒక విలేఖరి అడుగగా ఆ సమస్య అమెరికాకు ప్రత్యక్షంగా సంబంధించినది కాదని, అమెరికా ఎముర్కోవలసిన ప్రపంచ సమస్యలతోతమకు సంబంధంలేదని అయితే పాకిస్తాన్ తనభద్రతగురించిఆలోచించి ఈ ఉపఖండంలో శాంతికి జాగ్రత్త పడవలసి వుంటుందని శ్రీ భుట్టో చెప్పారు.

పాక్ రక్షణమంత్రి వివరణ

పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ షుమ్మద్ పోయెబ్ నిన్న నిక్కడ విలేఖరులతో గోష్ఠి జరుపుతూ మొన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశ రక్షణకు తగిన మొత్తం కేటాయించనన్నారు. అలాగే అమెరికా తలపెట్టిన సైనిక సహాయంవల్ల ఏర్పడిన ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు తగిన వసతి కల్పించబడిందన్నారు. దేశరక్షణకు అవసరవర్గాలు తీసుకోబడిన వన్నారు.

జవహర్ పర్వతం

డార్జిలింగ్‌లో నామకరణం

కలకత్తా, జూన్ 13: నేటి ఉదయం విమానంద్వారా నెహ్రూ చితాభస్మాన్ని వర్షింపజేసిన డార్జిలింగ్ లోని బిర్చ్ కొండను ఇరవై 'జవహర్ పర్వతం' అని పిలుస్తారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ నేడిక్కడ వెల్లడిచేశారు.

బారక్‌పూర్‌లో గాంధీఘాటుకు ఇరుప్రక్కల 'వీరజవహర్ మంజ్' అనేపేరిట జూన్ 10-వ తేదీన శ్రీ నెహ్రూ చితాభస్మాన్ని హుగ్లీ నదిలో నిమజ్జనంచేసిన జ్ఞాపకార్థం ఒకతోట వేయబడుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

రేడియో ప్రసారంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాలను ప్రకటించారు. బిర్చి కొండవద్ద ఏర్పాటుచేయబడిన హిమాలయ పర్వతారోహకసంస్థ ఆవరణ ఇకపై 'విజ్ఞాన్ విహార్' అని పిలువబడుతుందనికూడా ఆయనతెలియజేశారు.

బెంగుళూరు విశ్వవిద్యాలయం

బెంగుళూరు, జూన్ 14: మైసూరులో మూడవదైన బెంగుళూరు విశ్వవిద్యాలయం 1964-65 విద్యా సంవత్సరంనుండి పని చేయడం ప్రారంభిస్తుంది.

రంగూన్ - కలకత్తాల మధ్య అదనపు విమానాలు

కలకత్తా, జూన్ 13: బర్మా నుంచి భారతీయ పౌరులను విమానాలలో చేరవేసేందుకు, భారత విమానసంస్థ, బర్మా విమానసంస్థ ఈ 15 వ తేదీనుంచి రంగూన్-కలకత్తా నగరాలమధ్య మరికొన్ని విమానాలు నడుపుతాయి.

ప్రస్తుతం భారత విమానసంస్థ వారానికి రెండు విమానాలు, బర్మా విమానసంస్థ నిత్యం ఒక విమానం కలకత్తా—రంగూన్‌ల మధ్య నడుపుతున్నాయి.

సుమారు 1 లక్షమంది భారతీయ పౌరులు భారతదేశానికి తిరిగి వచ్చేందుకు వేచి ఉన్నారని న్యూఢిల్లీలో వేసిన అంచనా తెలుస్తోంది.

గతనెలలో భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ గుణదీవియా, బర్మాప్రభుత్వ ప్రతినిధుల ఒక ఒప్పందంమీద సంతకాలు చేసిన దరిమిలా నిత్యం సుమారు 400 మంది భారతీయులు విమానాలలో కలకత్తా చేరుకుంటున్నారు. వీరిలో ఎక్కువమంది మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు. స్త్రీలు, పిల్లలు అధికసంఖ్యాకులుగా ఉన్నారు.

స్వదేశానికి తిరిగివెళ్ళే భారతీయ పౌరులకు ప్రయాణపత్రాలు జారీచేస్తున్న, బర్మా ప్రభుత్వశాఖలు ఇటీవల మరికొన్ని కేంద్రాలు తెరవబడిన దరిమిలా తమ కార్యకలాపాలను ఎక్కువ చేశాయి.

భారతరాయబారి కార్యాలయం తాలూకు కాన్సులర్ విభాగం బర్మా అధికారులతో సహకరించి పనిచేస్తున్నది. కాన్సులర్ జనరల్ శ్రీ ఎస్. ఇ. జోషి ఈ కేంద్రాలను చూచి వస్తున్నారు.

అధికారులు భారతీయ పౌరులద్దరుంచి నిబంధనద్వారా చేయబడిన కరెన్సీనోట్లు పుచ్చుకుని వారి ప్రయాణానికి కావలసిన దారి సమకూర్చే ఏర్పాట్లుకూడా చేస్తున్నారు. వారికి నగరంలోని మూడు బ్యాంకులలో డబ్బులు ఇప్పించే ఏర్పాట్లు కూడా చేశారు.

పంజాబ్ ముఖ్యమంత్రి స్వరణ్‌సింగ్ లేక సవార్

మాస్టర్ తారాసింగ్ మద్దతు: శాస్త్రి, నందాలతో రాష్ట్రనాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 14: దాస్ సంఘం తీర్పు ఫలితంగా పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ రాజీనామాచేసే పక్షంలో, ఆయనస్థానే పంజాబ్ ముఖ్యమంత్రిగాదనికి నిర్ణయి చదవిన వ్యక్తిని గురించి ఉన్నతస్థాయిలో నిన్న యిక్కడ చర్చలు జరిగాయి.

దాస్ సంఘం తీర్పు కనీసం రెండు మూడు అంశాల్లో అయినా సర్దార్ కైరాన్‌కు బాగా వ్యతిరేకంగా ఉండవచ్చునని సర్వత్ర నీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ కైరాన్ పై 21 ఆరోపణలు ఉన్నట్లు, మొదటి అరోపణకు 32 ఉప విభాగాలు (సబ్-సెక్షన్లు) ఉన్నట్లు తెలియవచ్చింది. అయితే అవినీతి ఆరోపణ ఏదీ వీటిలో ఉన్నట్లులేదు.

కేంద్ర పరిశ్రమలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, పంజాబ్ ప్రధానికాశం మంత్రి శ్రీ దర్బారాసింగ్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ భీమసేన్ సచార్‌లతో జోయాంగ్ మంత్రి శ్రీ నందా, చర్చలు జరిపారు.

ఆకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ గూడా, శ్రీ నందాను కలుసుకున్నారు.

శాసనసభా కాంగ్రెస్ పార్టీనాయకుడుగా ఎవరిని నిర్ణయించవలసినదీ తెలుసుకోవటానికి దేశీయాంగమంత్రి, పంజాబ్ నాయకులను కదిపిచూచినట్లు తెలుస్తున్నది.

ఈ చర్చలు ముగిసిన అనంతరం, శ్రీ నందా, ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని, ఒక గంటసేపు సంప్రదింపులు జరిపారు.

శ్రీ స్వరణ్‌సింగ్ గూడా శ్రీ శాస్త్రిని కలుసుకున్నట్లు తెలియవచ్చింది.

శ్రీ కైరాన్ అనంతరం పంజాబ్ ముఖ్యమంత్రిగా సర్దార్ స్వరణ్‌సింగ్ గాని, శ్రీ భీమ్ సేన్ సచార్ గాని కావచ్చునని యిక్కడ భావించబడుతున్నది.

"మాస్టర్ తారాసింగ్, శ్రీ నందాను కలుసుకున్నప్పుడు తామ, సర్దార్ స్వరణ్ సింగ్‌ను, శ్రీ సచార్‌ను చాలా కాలంగా ఎరిగి ఉన్నామని, వారిలో ముఖ్యమంత్రి ఎవరైనప్పటికీ, మంచిదేనని మావించినట్లు తెలిసింది.

లూధర్ కింగ్ విడుదల

పెయంట్ ఆగస్టిన్, (ఫ్లారిడా), జూన్ 14: జాతి విచక్షణకు నిర్మూలవాద్యమ నాయకుడు రెవరెండ్ డాక్టర్ మార్టిన్ లూథర్‌సింగ్ (నీగ్రో) 900 డాలర్లకు బాండ్ చెల్లించి నిన్న విడుదలైనారు. ఒక హోటలులో శ్వేత జాతీయుల విశ్రాంతగదిలో కూర్చున్నందుకు ఆయన గత శుక్రవారంనాడు అరెస్టు చేయబడినారు.

ఆదివారం మళ్ళా ఆయన ఉద్యమం సాగించమన్నారు.

'నెహ్రూ-చివరి మహా దేశ్లు'

ఢిల్లీలో ఫొటోగ్రాఫ్‌ల ప్రదర్శన ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 14: "జవహర్‌లాల్ నెహ్రూ చివరి మూడునెలలు" అన్నపేరుతో "ఫ్రాంజ్‌మాస్టర్ మెమ్మ" ఏర్పాటు చేసిన ఫొటోగ్రాఫ్‌ల ప్రదర్శనకు ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రదర్శనంలో నెహ్రూ వ్యక్తిత్వం రాలాకు సంబంధించిన ఫొటోగ్రాఫ్‌లు ఉన్నాయి. అటలో ఆయన చూపే నెహ్రూను, గాంధీజీతో ఆ రాజనీతి వేత్తను, గాంధీజీ సమాధివద్ద నిస్సహాయుడుగా విల్చున్న ఆంతేవాసిని, జనానికి దూరంగా ఉండేందుకు మనలికి పారిపోయిన రహస్యమును, తత్వవేత్తను ఈ చిత్రాలలో చూడవచ్చు.

ఈ ప్రదర్శనంలో ఉన్న ఫొటోగ్రాఫ్‌లు అత్యద్భుతంగా ఉన్నాయని, "మనం ఆయన ముఖం మళ్లీ చూడలేకపోయినా, ఫొటోగ్రాఫ్‌లు, మనకు కలిగిన కష్టాన్ని జ్ఞాపకం చేస్తూ ఉంటాయనీ డా॥ జాకీర్ హుసేన్ అన్నారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీలా నయ్యర్ కూడా ప్రసంగించారు.

నెల్లూరుకు సుబ్బారెడ్డి ఆగమనం

నెల్లూరు, జూన్ 14: నెల్లూరు లోకల్ బోర్డుల సమన్వయకర్తగమంది ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తుకు జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు చేసే నిమిత్తం రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యిక్కడకు వచ్చారు.

అత్మకూరు, వేజెర్ల సమితుల సభ్యులు యితర పంచాయతీ సభ్యులు దాదాపు వంద మంది దాకా కొల్లగట్లవద్ద శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశమైనారు.

నెల్లూరు పురపాలక సంఘంలోని కాంగ్రెస్ సభ్యులు, తదితర సమితి సభ్యులు, స్థానిక సహకార కేంద్ర బ్యాంకువద్ద నేడు సమావేశమై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పిడ్డారెడ్డి వెంకటకృష్ణారెడ్డిని బలపరచేందుకు నిర్ణయించారు. శ్రీ వెంకటకృష్ణారెడ్డి, శాసన పరిషత్తు ఎన్నికకు పోటీ చేస్తున్నారు. వివిధ కేంద్రాల్లో రేపు పోలింగ్ జరుగనున్నది. మొత్తం ఓటర్లు 1200.

లావోస్ సమస్య:

చతుర్దశరాజ్య సభ జరగకపోతే తమకు తామై చర్య

బ్రిటన్, రష్యాలకు చైనా సందేశం: అమెరికా వైఖరిపై నిశిత విమర్శ

పెకింగ్, జూన్ 14: లావోస్ సమస్యపై చర్చకు జెనీవామహాసభలో పాల్గొన్న 14 రాజ్యాల సమావేశాన్ని అనతికాలంలో ఏర్పాటుచెయ్యకపోతే ఇకతమంతటా తాము చర్యకు ఉపక్రమించవలసి వస్తుందని చైనా గత రాత్రి బ్రిటన్, రష్యాలకు విశదం చేసింది.

చైనావిదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీ బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్‌కు శ్రీ అంద్రీ గ్రోమికోకు (రష్యా)పై "హెచ్చరిక"తో ఒక సందేశం పంపారు చైనా ప్రకటన అర్థమీటమ్ వంటిదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

లావోస్‌లో నిషేధవిధానాలు ఏర్పడినవని, జెనీవా ఒడంబడికలను అమెరికా ఉల్లంఘించడాన్ని నిరోధించకపోతే సమరరాజ్యాలు ఇందాచైనాకు వ్యాపించే ప్రమాదంవున్నదని కూడా చైనా తన సందేశంలో పేర్కొన్నది.

జెనీవా మహాసభ రాజ్యంతో సంప్రతించి వెంటనే అత్యవసరచర్యలు ఏర్పాటుచెయ్యాలని సందేశ సహాసభ సభాధ్యక్ష దేశాలైన బ్రిటన్, రష్యాలను చైనా కోరింది.

నిరోధరులకు చెక్కులూ సందేశంలోపాటు ప్రభుత్వప్రకటన నొకదాని కూడాయిచ్చారు. ఈ రెండూ కమ్యూనిస్టు అభిమాన పక్షమైన పథేట్‌లావో ప్రధాన కార్యాలయంపై అమెరికా బాంబులు ప్రయోగించినందుకు నిరసన తెలిపినవి.

భాగ్‌ఖోలోని చైనీస్ ఆర్థికసాంస్కృతిక ప్రతినిధివర్గం బసచేసిన భవనం అమెరికా దాడులవల్ల దెబ్బతిన్నదన్నదికూడా. భాగ్‌ఖాపై అమెరికా విమానాలు దాడిచెయ్యనే లేదని యిన్‌టియోన్‌లో అమెరికా రాయబారి ప్రతినిధి ఒకరన్నారు.

అమెరికా విమానాల విహారం

వియన్‌టియేన్, జూన్ 13: రెండురోజుల విరామంమీమట తిరిగి నిన్న అమెరికన్ విమానాలు లావోస్‌పై పరిశీలన విహారాలుజరిపినవి. లావోస్ వైమానికదళానికి అమెరికాలో అయారైన యుద్ధవిమానాలు కలవని, వాటి వ్యవహారంలో అమెరికాకు సంబంధంలేదని అమెరికా రాయబారి ప్రతినిధి అన్నారు.

ఈ సమస్యను బహిరంగంగా చర్చించరాదని అమెరికా, లావోసులు నిర్ణయించుకొన్నట్లు కూడా తెలియజేశారు.

బ్రిటిష్, రష్యన్ అధికారులు అంతర్జాతీయ శాంతి పర్యవేక్షకసంఘం అధికారులు శీఘ్రస్థితి బాగా పుంజుకోకపోవడంవల్ల నేడుకూడా భాగ్‌ఖా చేరుకోలేక పోయారు. లావోస్‌లోని మూడు ప్రదేశాల్లో అధికారులు తెలుపవేం నిర్ణయాలు తెలుసుకోగల మంత్రి పక్షాన వారు చర్చించదలచారు.

లావోస్‌లో పోరు విరమింపజేసి, సామాన్య పౌర మంత్రిత్వాన్ని పటిష్టం చెయ్యడం నుంచి బ్రిటన్, అమెరికా, కెనడా, భారత్, పోలాండ్, దక్షిణ వియత్నామ్‌ల రాయబారులు నిన్న నిర్వుట చర్చలుజరిపారు.

పోలిష్ ప్రతిపాదన

భారత్ అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 12: లావోస్‌లో తటస్థస్థానం అమోదించినట్లే, దక్షిణ పక్షీయులు, పథేట్ లావోవారుకూడా పోలండ్ ప్రతిపాదనలను అమోదించగలరన్న అభిప్రాయాన్ని భారత విదేశాంగశాఖవారు అభివ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రతిపాదనలను భారత ప్రభుత్వం అమోదించింది. పోలండ్ ప్రతిపాదించిన ఆరు రాజ్యాలసభలో పాల్గొనగలని రష్యా బ్రిటన్‌లకు, పోలండుకు తెలియజేసింది.

* వర్గప్రకటనలు *

కావలెను

తెలుగు అకౌంట్సులో (లెక్కలు) అనుభవము, సమర్థత గల మద్రాసు నివాసియగు గుమాస్తా కావలెను. వయస్సు 40 సంవత్సరములు మించకూడదు. బాక్సు నెం. 1717 ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

పోస్ట్ నెం. 370 (గవ్యు: 'MEDICLA'

కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్

(ఆంధ్రప్రదేశ్)

రెండు సంవత్సరముల యింటర్మీడియెట్ ఎం. బి. బి. ఎస్. కోర్సు మొదటిసంవత్సరములోను మరియు రెండవ సంవత్సరము యింటర్మీడియెట్ (ఆవశ్యకతచే నిర్ణయించు ఖాళీలు)లోను ప్రవేశమునకు దరఖాస్తులు అందుకొనుటకు గడువును 1964 జూన్ 24 వరకు పొడిగించబడినది. ప్రిన్సిపాల్,

కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్

కావలెను

వెలకు 120 రూ॥ నుండి 220 రు. జీతములుగల టెలిఫోను ఆపరేటర్లును, టెలిగ్రఫిస్టులును, వైర్‌లెస్ ఆపరేటరులును, ఆసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, P.U.C. S.S.L.C; H.S.C; and Matric Pass or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 1రు. M.O.పంపి ప్రాస్పెక్టస్‌లిమ్మ. కేవన్‌ఫారంపంపబడును. Principal

B. T. & T. T. College,
6/17th Line, Brodipet, Guntur-2.

కావలెను

P.U.C, S.S.L.C; H.S.C.&S.S.C; ఫాసు లేక ఫెయిల్ విద్యార్థులనుండి టెలిగ్రాఫ్ రైల్వే శాఖలో రు. 120 నుండి రు. 160 జీతంపై ఉద్యోగములు సంపాదించుటకు టెలిగ్రాఫిస్టులు, క్లర్కులు, ఆసిస్టెంటు స్టేషన్ మాస్టర్ల శిక్షణపొంది పనిచేయుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టస్‌దరఖాస్తు ఫారమునకు రు. 1 పంపవలెను. శిక్షణ కాలం: 60 పని రోజులు మాత్రమే.

Telegraph Training Centre Krishnamachari Road Bellary. (Regd. by Govt)

టెండరు నోటీసు

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంవారు తిరుమలకొండమీద యిబ్బారాకు తీసికొనియుండు గవర్నమెంటు కూపులోని ఈ దిగువ వివరించి యుండు పనికిగాను 25-6-64 తేది మధ్యాహ్నము 4 గంటలలోగా 1-7-64 తేది మొదలు 30-6-65 తేదితో అంత్యమగు పనికి టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు వేయగోరువారు రూ. 5000/-(అక్షరాల అయిదువేల రూపాయల మాత్రము) దేవస్థానం లెక్కకు స్టేటుబ్యాంకునందు చెల్లించి చలానాను సీలువేసిన టెండర్లతో జతపరచి పంపవలయును. టెండర్లు 25-6-64తేది సాయంకాలము 4-30గంటలకు శ్రీదేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి వల్లగాని వారి అనుమతి పొందిన ఇతర ఆఫీసరువారివల్లగాని తెరువబడును. టెండరు తెరచుకాలములో యిచ్చిన్న టెండరుదార్లు హాజరుకావచ్చును.

పని వివరములు

"తిరుమల గవర్నమెంటు రిజర్వు అడవుల నుండి దేవస్థానమువారు తీసికొన్న కూపులలో కట్టెలు నరికి స్టాకుచేసి తిరుమలలోని దేవస్థానంవారి కట్టెలడిపో వరకు బండ్లమీద గాని, లారీలమీదగాని తీసికొనివచ్చి దేవస్థానం డిపోపద్ద దింపి తూకము వేయుటకు పైన వర్ణించిన అయిటములకు టన్ను 1కి ఎంత రేటు కావలసినది."

టెండరు షెడ్యూల్సు వరతలు, టెండరు దార్ల కోరికకై పంపబడును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
తిరుమల, తిరుపతి దేవస్థానం.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

అహ్మద్నగరీయ ఇండియన్ మిలిటరీ కాలేజి, డెహ్రాడూన్ (మాజీ సైనిక్ స్కూల్) నందు ప్రవేశములు 1964, ఆగస్టు 20, 21 వ తేదిలలో హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ నందు జరుపబడనున్నవి.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదు వారిచే ఇండియన్ మిలిటరీ కాలేజి, డెహ్రాడూన్‌కు బాలురను చేర్చుకొనుటకుగాను 1964, ఆగస్టు 20, 21వ తేదిలలో హైదరాబాదునందు పరీక్ష జరుపబడును. వ్రాత మూలముగను, వాచాగాను పరీక్ష జరుపబడును.

ఇందుకుగాను దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్‌లో నివసించుచున్న అభ్యర్థుల తల్లిదండ్రులు లేక పోషకుల నిర్దేశమునుండి నిర్ణీతఫారములలో (డూప్లికేట్‌లో) అవసరమైన సర్టిఫికేట్లతోబాటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదువారికి 15-7-1964 లేదికి మించకుండా చేరవలయును. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీకాలేజి నందు ప్రవేశము గోరు అభ్యర్థులకు 1-1-65 నాటికి 11 సంవత్సరములకు తక్కువకాకుండాను, 12 సంవత్సరములు పూర్తికాకుండగను యుండవలయును. యమోపరిమితియందు ఎట్టి సడలింపులు అనుమతింపబడవు. రాష్ట్రీయ మిలిటరీ కాలేజినందు షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగల అభ్యర్థులకు రూ. 1,500/-లు బదులు తక్కువ రేటులో రూ. 750/-లు మాత్రము ఒక సంవత్సరమునకు ఫీజు క్రింద వసూలు చేయబడును.

దరఖాస్తు ఫారములు కోర్సును గూర్చి యితర వివరములు మరియు సమానా ప్రశ్న పత్రములు మొదలైనవి సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాదు వారికి వ్రాసిపొందవచ్చును.

హోటలు మరియు కాఫీ వ్యాపారులకు
ఒక శుభవార్త!
ఇండియాలో తయారైన చికోరి పౌడర్
ఒక సారి వాడి చూడండి.
సౌత్ ఇండియన్ ఫుడ్ ప్రొడక్ట్స్
పోస్టు బాక్సు నెం. 954, మద్రాసు-12

ఏజెంట్లు కావలెను

రిస్టువాచీలు, గుండీలు, స్టేషనరీ వస్తువులకు ఏజెంట్లు కావలెను.

INDIA BUTTON COMPANY
Bara Bazaar, Calcutta-7.

బహిరంగ వేలము, అమ్మకము

చిత్తూరుజిల్లా (ఎ. పి), ఏకాంబర కవ్వం, ఎస్. ఎం. పి, సోమసుందర మొదలియార్, వద్ద తాకట్టు పెట్టబడి, క్యాటలాగుతో 10-4-61 నుండి 7-1-63 తేది వరకు చూపబడియున్న బంగారు, వెండి, నగలు, 5-7-64 తేది ఆదివారము ఉ॥ 11 గంటలకు నెం. 20, మోతీలాల్ వీధి, తిరువళ్ళూరునందు శ్రీ సి. నవరతన్‌మల్ ఎం. పి. బి. ఎస్. గవర్నమెంటు అప్రూవ్డ్ అక్షనర్‌చే, వేలం వేయబడును.

కావలెను

గ్రేడు I గ్రేడు II తెలుగు పండిట్సు, లెక్కలు, సైన్సు B. Ed. టీచర్సు (గ్రేడు II హిందీ పండిట్, T. T. C టైపింగ్ డ్రయింగు, కార్పెంటరీ, డ్రిల్లుమాస్టర్లు ఆర్. సి. యస్. సెయింట్ జాన్స్ హైస్కూలు, పార్వతీపురము కరస్పాండెంటువారికి దరఖాస్తు పంపుచూ విజయనగరము D.E.O గార్కి కాపీ పంపవలయును. మరియు (గ్రేడు II తెలుగు పండిట్, సైన్సు B.Ed టీచరు సెయింట్ జోసెఫ్ సెకండరీ స్కూలు పార్వతీపురముకు కావలెను. పై స్కూలు కరస్పాండెంటువారికి దరఖాస్తు పంపుచూ, ఇవెస్టెక్ట్రిన్ ఆఫ్ గరల్స్ స్కూలు, రాజమండ్రి వారికి కాపీ పంపవలెను.

కరస్పాండెంటు,

St. Mary's A. A. M. M.
High School,
Training Section (for Women)
Machavaram, Masulipatam

పై పాఠశాలలో జూలై 2వ తేదీనుండి ప్రారంభింపబడుచున్న రెండు సంవత్సరముల Non-basic Secondary Grade Training సెక్షనులో చేరుటకు S.S.L.C., Matric లేదా ఫెయిలయిన అభ్యర్థినుల వద్దనుండి దరఖాస్తులు 20-6-64వ తేదివరకు స్వీకరింపబడును. సర్టిఫికెట్టు కాపీలు గజిటెడ్ ఆఫీసరుతో అటెస్టుచేయించి అప్లికేషనుతో జతపర్చవలయును.

కరెస్పాండెంటు.

St. Mary's Technical School,
Machavaram, Masulipatam.
(Recognised by the Govt of A.P.)

ఈ టెక్నికల్ స్కూలునందు యీ క్రింద పుదహరించిన టెక్నికల్ కోర్సులో శిక్షణ ఇవ్వబడును. శిక్షణ జరుగుదము మొదలగు పిదప సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుగారిచే సర్టిఫికెట్టు ఒసంగబడును.

1. కటింగు — టైలరింగు అండ్ ఎంబ్రాయిడరీ ((స్త్రీలకు మాత్రమే) 12 — 17 సం॥ల వయస్సు మధ్యవారు దరఖాస్తు చెయ్యవచ్చును. రెండు సం॥ల కోర్సు.

2. వడ్రంగం — (మగవారికి మాత్రము) శిక్షణ కాలము 3 సం॥లు. విద్యార్హతలు 8 వ తరగతి పాస్ కావలయును. వయస్సు 13 నుండి 18 సం॥లవరకు పుండవచ్చును. 8 వ తరగతి లోపించిన విద్యార్థులనుకూడ చేర్చుకొనబడి రాత్రిపూట స్కూలునందు శిక్షణ యిచ్చి 8 వ తరగతిలో కృతార్థులగునట్లు చేయబడును.

3. ఒక సంవత్సరము టెక్నికల్ టీచర్సు సర్టిఫికెట్టు కోర్సు టి.టి.సి. III ఫారము గాని, 8 వ స్టాండర్డుగాని పాసయి రెండు సంవత్సరముల డిప్లొమా కోర్సు గాని, సర్టిఫికెట్టు కోర్సులో గాని పాసు అయినవారు మాత్రమే యిందు చేరుటకు అర్హులు.

(ఎ) అప్లికేషనులు 20-6-64 వ తేదీ వరకు తీసుకొనబడును.

(బి) ప్రాస్పెక్టసు కావలసినవారు రు. 1/- మనియార్డరు ద్వారా కరెస్పాండెంటు గారికి పంపుకొనవలయును.

కరెస్పాండెంటు

వర్గప్రకటనలు

లైను ఒకటికి ఛార్జీ ... రు. 1-25
కనీసపు ఛార్జీ ... రు. 5-00

వివరములకు:
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

శ్రీ దేవికరుమారియమ్మ

మద్రాసు నగర సమీపంలోని తిరువేర్కాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి కరుమారి అమ్మ ఆలయ రాజగోపుర మహాకుంభాభిషేకం, ఈ 19వ తేదీన ఉదయం 8 గంటలనుంచి 10—30 గంటలలోగా కర్కాటక లగ్నమందు, కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యులవారి ఆశీర్వాద బలంతో, ముఖ్యమంత్రి శ్రీ ఎం.భక్తవత్సలం సమక్షాన జరుగుతుంది.

వ్యవస్థీయ స్వామి నటేశనార్, ఆయన ప్రధాన శిష్యుడు శ్రీరామదాస్ నాయకత్వాన వేలాది భక్తజనం రెండు దశాబ్దాలకుపైగా జరిపిన కృషికి ఫలితంగా ఈ ఉత్సవం జరుగనున్నది.

మద్రాసు— బెంగుళూరు రహదారిలో అవిన్‌జికరై సరిహద్దులకు సుమారు ఐదు మైళ్ళ దూరాన ఒకచోట కొన్ని పూరిళ్ళు, దుకాణాలు కనిపిస్తాయి. అదే వేల్పన్‌కేరి చావడి అనే కుగ్రామం. శ్రీ పెరంబుదూర్ తాలూకాలో ఉంది.

(టంకు రోడ్డుకు కుడివైపున పోతనది—దానికే కూమ్‌నది—అనికూడా అంటారు— ఉన్నది. ఆ నదిమీదుగా ఒక చప్పట వంతెన ఉన్నది. గత 15 సంవత్సరాలుగా వందలాది స్త్రీలు, పురుషులు, పిల్లలు ప్రతి ఆదివారం ఆ వంతెనదాటి, ఒక కొబ్బరి తోపు గుండా తిరువేర్కాడు గ్రామం చేరుకుంటున్నారు. జగన్మాత పార్వతీదేవి అవతారములలో, ఒకరైన శ్రీదేవి కరుమారి అమ్మ వేంచేసి ఉన్న గ్రామం అదే.

మూడు నాలుగు దశాబ్దాల క్రితం తిరువేర్కాడు ఒక కుగ్రామంగా ఉండేది. రాజరాజ చోళుని కాలంలో నిర్మించబడిన వేద పురీశ్వర, దేవి వేర్‌కన్నియలయం మినహా చెప్పుకోదగ్గ నిర్మాణాలు ఏవీ అక్కడ ఉండేవికావు.

స్థల పురాణాన్ని అనుసరించి, తొండమండలంలో ఉన్న 32 శైవ స్థలాలలో తిరువేర్కాడుకూడా ఒకటని తెలుస్తోంది. పురాణాలలోనూ, అరుణగిరి నాథుని తిరుపుగాజ్‌లోనూ, జ్ఞానసంబంధర్ తేవారంలోనూ దీని మాహాత్మ్యం ఉగ్గడించబడింది. 63 మంది నయనార్‌లలో ఒకరైన మూర్గ నయనార్ ఈ గ్రామంలోనే నివశించారు.

ఈ గ్రామంలో శ్రీ-వేదపురీశ్వరుని ఆలయం ఉన్నచోటనే పార్వతీపరమేశ్వరులు తమ కల్యాణంనాటి రూపాటలో అగస్త్య మహర్షికి దర్శనమిచ్చారని ప్రాచీన గాథలు తెల్పుతున్నాయి.

మహేశ్వరుడు ఒకప్పుడు దేవతలు, మహర్షులు, గంధర్వులు, యక్షులు, తదితరులు పరివేష్టించి ఉండగా పార్వతీ సమేతుడై కైలాస పర్వతంమీద ఆశీనుడై ఉన్నాడు. అప్పుడు నిర్నిమలంగా ఉన్న ఆకాశంలో భయంకరమైన పిడుగు శబ్దం వినిపించింది. అగస్త్య మహర్షి దానికి కారణమేమని శ్రీనంది దేవుని అడిగాడు. శ్రీదేవి తన శక్తిని నిరూపించేందుకు ప్రపంచంలో జన్మించనున్నదని దానివల్ల సూచిత మవుతున్నట్లు నందిదేవుడు వ్యాఖ్యానించాడు. నారదాది భక్తకోటి మహదానందంతో గంతులు వేశారు.

ఆ తరువాత పార్వతి హిమవంతునకు కుమార్తెగా జన్మించింది. ఆ అందాలరాసిని పరమేశ్వరునకు ఇచ్చి వివాహం చెయ్యాలని తల్లిదండ్రులు వాంఛించారు. మహేశ్వరుడు వారి కోరికను మన్నించాడు. కల్యాణంరోజు రానే వచ్చింది. వేలాది మహర్షులు, దేవతలు ఆ వివాహం చూచేందుకు ఉత్తరభారతం చేరుకున్నారు. ఆ భారానికి ఉత్తర ప్రాంతం కుంగిపోయి, దక్షిణ ప్రాంతం పైకి లేవటం మొదలుపెట్టింది. అంతా భయపడిపోయారు. అప్పుడు పరమేశ్వరుడు అగస్త్య మహర్షిని పిలిచి, దక్షిణ ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని చక్కబరచవలసిందిగా ఆదేశించాడు. గత్యంతరంలేక ఆ మహర్షి అందుకు అంగీకరించినా, హిమవంతుని కుమార్తె వివాహం చూచే భాగ్యం లేకపోతుందన్న విచారం ఆయనను పీడించింది. మహర్షివుడు ఆ విషయం గ్రహించి, తన కల్యాణంనాటి రూపంలో తిరువేర్కాడు గ్రామంలో పాక్షాత్కరించగలనని అగస్త్య మహర్షికి వరం ఇచ్చాడు.

మహేశ్వరుడు తాను చేసిన వాగ్దానాన్ని పాటించాడు. తిరువేర్కాడు వునీతమైంది. అక్కడే శ్రీ బాలసుబ్రహ్మణ్యస్వామి, సూరపద్ముణి వాని బంధు జనులను నాశనం చేసేందుకు వెడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదం కోరాడు. పరమేశ్వరుడు తన కుమారుణ్ణి, బాలాంబిక—అమెనే వేర్ "కన్ని" అనికూడా అంటారు. వద్దకు వెళ్లి, సూరపద్మునితో పోరాడేందుకు "వేల్" ((తిశూలం) పొందవలసిందిగా ఆదేశించాడు. జగన్మాత తన కుమారునకు ఏ ఆయుధాలో నయితే "వేల్" ఇచ్చిందో, దానికే వేల్‌కాడు లేక వేర్కాడు, లేక తిరువేర్కాడు అన్న పేర్లు వచ్చాయి. ఆలయ సమీపాన వేల్‌తీర్థం ఉంది. శ్రీ బాలసుబ్రహ్మణ్య స్వామి, తన తల్లి బాలాంబికకు అభిషేకం చేసే నిమిత్తము "వేల్"తో నీలను కొట్టగా అక్కడ ఒక జలధార బయలుదేరింది.

పరమేశ్వరుడు తన భార్య అయిన వేర్‌కన్నికి విభూతి ఇస్తూ పంచ విధాలను అప్పగించి దేవ లోకంలోకి వెళ్లిపోయాడనికూడా గాథలు తెల్పుతున్నాయి. వేర్‌కన్నిదేవి భర్త ఆజ్ఞ ననుసరించి, ఆదిలో తాము వివాహ కాలంనాటి రూపంలో సాక్షాత్కరించిన చోటకు ఈ శాన్యంగా కూర్చున్నది. ఆసీన సప్తమాతృకల రూపాలలో— అండురకన్ని, అకరయకన్ని, బ్రాహ్మణకన్ని, కామాక్షి, విశాలాక్షి, కరుమారిగా—పరిణమించింది.

ఈ సప్తమాతృకలలో కనిష్ఠురాలు శ్రీదేవి కరుమారి. ఆమె కలియుగంలో కలిగే అరిష్టాలను నివారించేందుకు తన భర్త నివాస భూమిఖయిన స్మశానంలో ఆ వాసం ఏర్పాటు చేసుకున్నది.

(శ్రీ దేవికరుమారి అమ్మ నల్ల త్రాచుగా (జ్ఞానశక్తి) అవతరించినందున తిరువేర్కాడు పాలి మేరలలో త్రాచుపాము విషం పనిచెయ్యదని ఈనాటికి జనం విశ్వసిస్తున్నారు.

కార్యక్రమ వివరాలు

15వ తేదీ సాయంత్రం— వినాయక పూజ, 16వ తేదీ ఉదయం— నవగ్రహ పూజ, సాయంత్రం— మృత్యు సంగ్రహణం, 17వ తేదీ ఉదయం, సాయంత్రం— యోగ పూజ, 18వ తేదీ ఉదయం— యోగ పూజ, సాయంత్రం— తత్త్వ అర్చన, రాత్రి— యోగ పూజ, 19వ తేదీ ఉదయం— యాగ పూర్ణాహుతి, కుంభాభిషేకం, కుంభ ప్రదక్షిణం, మహాభిషేకం, ధూప, దీప నైవేద్యం, సాయంత్రం— సంగీత కచేరి, రాత్రి శ్రీదేవి పంచమూర్తి పూరేగింపు.

పూనా, జూన్ 13: పింప్రిలో వున్న హిందూస్తాన్ ఏంటి బయటిక్స్ తాలూకా కార్మికులు నిన్నటినుంచి సమ్మెచేస్తున్నారు. ఇవ్వాళ్ల రెండవరోజు సమ్మె జరుగుతుంది కార్మికులలో అధిక సంఖ్యాకులు పనిలోకి రాలేదు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, జూన్ 16

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం: 6-45 భక్తి రంజని: 6-55 సంకీర్తనం 7-30 గీత్ 7-45 రాగమంజరి 8-15 విజయవాడవారి 9-00 వాతావరణసూచన.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి 1-30 వాద్యగోష్ఠి 1-40 హిం. వా. 2-00 ఉర్దూ వా. 2-20 బి వారి

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రసంగాంశం 6-20 భజన్ 6-30 నగరవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 జానపదగేయాలు 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరు కోరిన పాటలు 8-30 యూమర్స్ వరలక్ష్మి 8-55 సం. ప్రసంగం 9-15 ఉ. వా: 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 రుశేంకర్: సితార్ 10435 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన,

హైదరాబాద్ (బి)

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 రేడియో వార్తావాహిని 8-00 సి: సరోజ, సి. లలిత 8-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-25 లలిత సంగీతం 9-30 ఆం. చర్చ 10-00 మహేంద్రవాడ బావన్నశాస్త్రి 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 సుప్రభాతం 6-50 నేటి కార్యక్రమ వివరణ 6-55 మత గ్రంథపఠనం 7-00 తుది ప్రొడల్‌గల్ 7-15 త. వా. 7-30 ఇళైవణ్ణం 7-45 వార్తావాహిని (తమిళం) 7-55 ఈమానసపూజ 8-00 మధుర గీతం.

మ॥ 1-00 మాదర్ నిగ్రి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన, 2-00 త. వా.

సా॥ 5-30 ఎస్. కె. బాలకృష్ణన్ 6-05 ప్రాంతీయ శొయిదిగల్ 6-15 శొయిది కురిప్పగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 బి వరె 8-55 వీరాను సంగీతం 9-00 సంగీతమాల 9-15 లలిత గీతం 9-30 రూపకం (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 9-45 డాక్టరుగారితో పరిచయము (తమిళం) 10-00 సంగీత మృతం 10-35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి. జనగణమన.

వికలాంగులైన బాల బాలికలపునరావాసం

చాగ్లా ఉద్ఘాటన

మద్రాసు, జూన్ 13: 'పిల్లలు పూదోటలో విరబూసిన పూలవంటివారు పువ్వులలో ఏ ఒక్కటీ వాసిపడి కళాహీనంగా ఉండరాని ఎవ్వరూ కోరుకోరు. వికలాంగులైన బాల బాలికలను ఆదరించి వారికి పునరావాసం కలిగించటం మహోత్కృష్టమైన సేవ. అందరికీ సమాన హక్కులు ఉన్న సమాజాన్ని సృష్టించాలంటే వికలాంగులైన బాల బాలికల మహిళల అభ్యుదయానికి కృషి చేయాల్సి ఉన్నది" అని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఉద్ఘాటించారు. ఆయన నేటి సాయంత్రం అడయార్‌లో ఆంధ్ర మహిళా భవన్ బ్లైండ్‌హోం ఆవరణలో వికలాంగులైన బాల బాలికల కొరకు నిర్మింపబడిన వెనిగళ్ళు బాపమ్మ హాస్టల్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

వికలాంగులైనంత మాత్రాన వారిని నిరాదరించవలసిన పనిలేదని, వారికి విద్యనూగూడా వృత్తిసంబంధమైన శిక్షణను ఇవ్వటం అవసరమని శ్రీ చాగ్లా తెల్పారు. ప్రభుత్వ కృషి కన్నా ప్రయివేటు వ్యక్తుల కృషి ఎంతో విశిష్టమైనదిగా ఉంటుందో ఈ సంస్థ నిరూపిస్తున్నదని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో ఆయన మద్రాసు పౌరుల దాత్వాన్ని ప్రశంసించారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ తమ స్వాగతోపన్యాసంలో ఈ హాస్టల్ కేంద్ర నిర్వాహకులు యిచ్చిన రు 1 లక్ష, శ్రీ వి. పానుమంతరావు దంపతులు యిచ్చిన రు35000లతో నిర్మింపబడినది. ఇందులో 75 మంది వికలాంగులైన బాలబాలికలకు పునరావాసం కల్పించబడుతుందని తెల్పారు.

ఈ వికలాంగుల పోషణకు ఒక ట్రస్టును నెలకొల్పటానికి శ్రీ పానుమంతరావు దంపతులు మరో లక్ష రూపాయలను, శ్రీమతి శివశైలక కామాక్షమ్మ ఏటా రు 500 లను నిరాటంకంగా యిస్తున్నట్లు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ప్రకటించారు.

వికలాంగులైన బాలబాలికల పునరావాస సహాయసంఘం అధ్యక్షుడు డాక్టరు లక్ష్మణస్వామి ముదలియార్ ఈ ఉత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఇటువంటి కేంద్రాలు అభివృద్ధి చెందాలంటే కేంద్ర రాష్ట్ర ఆరోగ్యశాఖలు సరిసమాన బాధ్యతలను వహించాలని ఆయన సూచించారు.

అనంతరం మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహించవలసి ఉండెను. కాని ఆయన సమయానికి కోయంబత్తూరునుండి రాలేకపోయినందున డాక్టర్ ముదలియార్ అధ్యక్షతవహించారు. సభముగిసేలోగా శ్రీ భక్తవత్సలం సభకు హాజరైనారు. ఆయన వికలాంగులను చక్కని పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఆంధ్రమహిళాసభ కృషిని ప్రస్తుతించారు.

శ్రీ సి. డి. దేశముఖ్ వందన సమర్పణ కావించారు, హాస్టల్‌కు ఆవసరమైన సామగ్రిని దానం చేసిన ఇతరదాతలపేర్లను ఆయన చదివారు.

ప్రారంభంలో కేంద్రమంత్రిని మంగళ తూర్యారావములతో హాస్టల్‌వద్దకు తీసుకువచ్చారు. ఆయన రాతిఫలకంపై ఉన్న అవకుంఠనాన్ని తొలగించి హాస్టల్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

క్రీడారంగం:

చివరి హాకీ టెస్ట్: భారత్ విజయం

కటక్, జూన్ 13: నేడిక్కడ జరిగిన చివరి (ఏడవ) హాకీ టెస్ట్‌పోటీలో భారత్ మలేసియాను 2-0 గోలుతో ఓడించింది. ప్రథమార్థంలోనే ఈ గోలులు సాధించబడినవి.

నేడు టెస్ట్ పోటీలలోను భారత్ నాల్గింటిని గెలుచుకున్నది. మూడు "డ్రా" అయినవి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వరె.

(211.3, 41.90 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ప్రసార సమాప్తి 1-00 వి.రంగనాయకి 1-40 గీతమంజరి

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6—35ఎమ్. కె. బాలకృష్ణన్ 7-15 వీణ గోలువాద్యం: 7-30 నాటిక (తమిళం) 7-45 తిరుచి. వరె 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-30 ఆం.నాటకం 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

నేటి ఆర్థికవ్యవస్థలో అడ్వర్‌టైజింగ్ ప్రాధాన్యం

మదరాస్‌క్లబ్ గోష్ఠిలో శ్రీ వెంకటరామన్ వివరణ

మద్రాసు, జూన్ 14: అడ్వర్‌టైజిమెంటును, ఉత్పత్తిచేయబడిన ఆయాసరుకుల స్వరూపస్వభావాలలోని విశిష్టతను వినియోగదారులకు బోధపరచే ఒకానొక విద్యావిధానంగా అభివర్ణిస్తూ, ఒక సరుకును గిరాకీలోనికి గిరాకీ సృష్టించటమే అడ్వర్‌టైజింగ్ యొక్క ప్రధాన అక్షరమని దాను ఎగ్జిక్యూటివ్ శ్రీ ఆర్. వెంకట్రామన్ అడ్వర్‌టైజింగ్‌పై మదరాస్ అడ్వర్‌టైజింగ్‌క్లబ్, దాసప్రకాష్ హోటల్‌వద్ద ఏర్పాటుచేసిన సదస్సులో నిన్న సాయంత్రం ప్రసంగిస్తూ వివరించారు.

నిన్న ఉదయం యీ గోష్ఠి ప్రారంభమైనప్పుడు మదరాస్ అడ్వర్‌టైజింగ్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎస్. రాధాకృష్ణ, దేశం నలుమూలలనుంచి వచ్చిన ప్రతినిధులకు, ఆదితర అతిథులకు స్వాగతంచెప్పుతూ, అడ్వర్‌టైజింగ్ వృత్తిలో నిమగ్నులై ఉన్నవారు, యీ వ్యాపారంలో కాంతవరకు ప్రవేశించి ఉన్నవారు తమతమ అభిప్రాయాలను అనుభవాలను పరస్పరం ఎరుకపరచుకోవాలనే ఉద్దేశ్యంతో యీ గోష్ఠిని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు.

ఒక పరిశ్రమకు సంబంధించిన వ్యక్తులు తరచు సమావేశమై ఆ పరిశ్రమ నిర్వహణలో తాము గడించిన అనుభవాలను తుణ్ణంగా చర్చించుకోవటం అధునిక పరిస్థితులో ఎంతైనా అవసరమని శ్రీ వెంకట్రామన్ చెప్పారు.

సరుకును వినియోగదారులు అందుబాటుకు తీసుకురావటానికి అడ్వర్‌టైజింగ్ ఒక సాధనమని ఆయన అన్నారు.

(కిందటివారం తాము పర్యటించిన కొన్ని కమ్యూనిస్టు దేశాలను ప్రస్తావించి జెకోస్లావేకియా, సోవియట్ యూనియన్‌లాంటి దేశాల ఆర్థికవ్యవస్థ నియంత్రితమైనదికనుక వాటంవల్ల అక్కడ అడ్వర్‌టైజింగ్ అవసరంలేదని, ఆర్థికవ్యవస్థ ఆధిపత్యం నియంత్రితంకాని యితరదేశాల్లో ఆయా ఉత్పత్తిదారులమధ్య ఉండే పోటీ దృష్ట్యా, వినియోగదారులకోర్కెలను, అభిరుచులను గమనించవలసి ఉన్నదని పరిశ్రమల మంత్రి తెరియజేశారు: పోటీతో గూడిన ఆర్థిక విధానాన్ని స్వీకరించటంలో భారతదేశం గొప్ప విచేసను ప్రదర్శించిందని చెప్పుతూ, కాబట్టిమన వినియోగదారులకు వివిధ సరుకులను, ఉత్పత్తికి సంబంధించిన విషయాలను వీటిలో కొన్నిటిని ఉపయోగించటంవల్ల చేకూరే ప్రయోజనాలను తెలియబరచవలసి ఉన్నదని మంత్రి చెప్పారు.

ఆధునిక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి నను సరించి అడ్వర్‌టైజింగ్ రాలేదని, (వజ్లో ఉత్తమ అభిరుచులను సృష్టించటానికి ముందుగా మార్కెట్ అంచనావేసి, ఉత్పత్తి కావున్న సరుకుకు దానిని సిద్ధం చేయటానికి ఉత్పత్తికిముందే అడ్వర్‌టైజింగ్ పనుం దన్నారు:

భారతదేశంలో యీ అడ్వర్‌టైజ్‌మెంటును ప్రధాన సాధనం (పనుతం పోస్టర్లు, వార్తాపత్రికలేనని ఆయన తెలిపారు. 'టెలివిజన్‌ద్వారా ప్రచారంచేయటం శక్తివంతమైన సాధనం గా పేర్కొంటూ మనదేశానికి యీ పద్ధతి యింకా అందుబాటులోకి రాలేదన్నారు. సరుకు నిష్క్రయించుకోటానికి అడ్వర్‌టైజింగ్ ఒక చౌకబారు పద్ధతి అన

విడిసామానులకు ముడిసరుకులకు ఎక్కువ సహాయం

ఋణదాతల బృందానికి భారతప్రభుత్వం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 13: కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం కొనసాగిస్తూ, పున్నప్రాజెక్టులను నడపడానికి అవసరమైన ముడిసరుకులు, విడిసామానులు దిగుమతి చెయ్యడానికి అదనపు సహాయం అవసరమని భారతప్రభుత్వం ఋణదాతల బృందానికి సూచించినట్లు, ఆ బృందంలోని సభ్యులలో ఎక్కువమంది యీ అభిప్రాయంలో పరిభావించినట్లు తెలియవస్తున్నది.

అయితే ఈ విషయంలో కోరదగు ఇవ్వదగు సహాయపరిమాణాలు అనుసరించి దిగుమతులు ఎంత అవసరమో, కొత్త పరిశ్రమలను స్థాపించడంగూడా అంతే అవసరమని, అందుచే ఆ ప్రాజెక్టులకు గూడా సహాయం ఇవ్వాలని, అప్పుడే ప్రణాళిక ఆశయాలు తమ పర్యవసానాలను సమర్థంగా అవ్యక్తలపై ఒప్పించగల్గడం తేలిక అవుతుందని వాదిస్తున్నారు.

ఈ లోగా భారతదేశం తాలూకు ఉత్పత్తులు ఋణదాతలబృందం సభ్యులకు విడిసామానుల అవసరాలను గూర్చి విన్నపాలు చేస్తున్నారు. ఏ ప్రాజెక్టులను ముడిపెట్టకుండా ఎక్కువఋణాన్ని మంజూరు చెయ్యాలని, ఆ మొత్తాలు విడిసామానులు, ముడిసరుకులు తెప్పించుకోవానికి ఉపయోగపడేట్లు చూడాలని నచ్చజెబుతున్నారు,

ఇటువంటి పద్ధతికి అనుకూలంగా 'కిప్లింగ్' పథకాన్ని బ్రిటన్ ఈ సంవత్సరం అమలులో పెట్టడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

"కిప్లింగ్‌పథకం" నిర్దుడు అమలులోకి వచ్చింది. దీన్ని అమలుపరించి బ్రిటిష్‌వారితో సంబంధం పెట్టుకొని నడిపించబడుతున్న పరిశ్రమలకు అవసరమైన యంత్రాలు, విడిసామానులు, ముడిసరుకులు బ్రిటన్ సరఫరా చేస్తుంది. బ్రిటిష్ యంత్రాలు, సరుకుల మీద ఆధారపడి నడిచేపరిశ్రమలు ఆగిపోకుండ దెబ్బతినకుండా ఈ ఏర్పాటు చేయబడింది. ఇక ముందుగూడా బ్రిటన్ ఇట్లాగే చేస్తుందని, అందుకోసం ఋణదాతలబృందం వాషింగ్టన్ సమావేశంలో ప్రకటించిన 30 మిలియన్ పౌండ్ల స్టెర్లింగ్ సహాయపు మొత్తాన్ని కొంతగా ఇందుకు వినియోగిస్తుందని తెలియవస్తున్నది.

మదరాసు వార్తలు

శ్రీ అన్నాదురై విడుదల

మద్రాస్, జూన్ 13: హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భమున అరవైలకు శిక్షపడించబడిన శ్రీ సి. అన్నాదురై శిక్షాకాలం పూర్తిజయిన తరువాత నేడు సెంట్రల్ జైలునుండి విడుదల అయ్యారు. జైలునుండి బయటకు రాగానే పార్టీ సభ్యులు, అభిమానులు పూలమాలలువేసి స్వాగతము చెప్పారు. ఆ తరువాత శ్రీ అన్నాదురై కాంచీపురం వెళ్లారు.

నగరములో దొంగతనాలు

మద్రాస్, జూన్ 13: పశ్చిమమాంబలం, నుంగంబాక్కం నగరులోని ఒక ఇంట్లో 2 గురువారము ఘర్షాస్థాం దొంగలపడి రు 2 వేలు విలువల నగదు, నగలు ఎత్తుకొని పోయారు. ఇంటి యజమాని ఊళ్లోలేరు. తమసహధర్మ్య విధితలపు లాకులు వేసి రోగిని చూసేందుకు అప్పుడే వెళ్లారు. అప్పుడు దొడ్డి తలుపు తెరుచుకొని దొంగలు ఇంట్లో ప్రవేశించినట్లు తెలుస్తున్నది.

ఆదేరోజు రాత్రి ట్రిప్లికేన్ జెలు రోడ్‌లో ఒక దుకాణములో దొంగలు పడి రు 600 ల విలువగల వైలాన్ సాక్సులు, టీషర్టులు తస్కరించారు. పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

జీపు ప్రమాదంలో 9 మందికి గాయాలు

మద్రాస్, జూన్ 13: తాంబరం-వేంచేరి రోడ్డులో ఇనాళ ఉదయం జీపు బోల్తా పడ్డ వాణిజ్య పన్నులశాఖకు చెందిన 9 మంది గాయపడ్డారు. స్వల్పముగా గాయపడిన ఇద్దరు ఆసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసర్లను చికిత్సచేసి పంపివేశారు. మిగిలినవారిని జనరల్ ఆస్పత్రిలో చేర్చుకొని చికిత్స చేస్తున్నారు.

సేలంజిల్లా విభజన

కోయంబత్తూరు, జూన్ 13: మదరాసు రాష్ట్రములోకల్లా పెద్ద జిల్లా అయిన సేలం. ఏప్రిల్ 1 వ తేదీ నుండి రెండుగా విభజించబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు ఇక్కడ చెప్పారు.

పి. వి. జి. రాజు

ఫండిగర్, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ, పి. వి. జి. రాజు ఆరోగ్య పరిస్థితి దెబ్బతిని, సకమంగా అవిశ్రాంతి తీసుకుంటున్నట్లు నేడు తెలుపబడింది. వైద్యప్రకటన తెలియచేసింది. ముఖ్యమైన శారీరక ధర్మాలు యథాపరిధిగా జరుగుతున్నట్లు వైద్యప్రకటన తెల్పింది. శ్రీ రాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

శాస్త్రీయ అభివృద్ధికి ప్రధాని నెహ్రూపిలుపు

తిరుపతి వేనవి శిబిరంలో శ్రీ భగవంతం వివరణ

(స్వకీయ విలేకరి)

తిరుపతి, జూన్ 10: "అన్ని రంగాలకూ శాస్త్రీయంగా ముందుకు పోవటానికి శ్రద్ధగలవారు పురోగమిస్తున్న ప్రమాణంతో పాటు కలిసి మనము అభివృద్ధిని సాధించలేము" అని పండిట్ నెహ్రూ విశ్వసించారు. అయితే శ్రీ నెహ్రూగా శాస్త్ర పురోభివృద్ధికి అవసరమైన ఇవ్వదగిన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. వారు సంపూర్ణ సహకారాలను అందించడమేకాక, అట్టి కృషికై ఏర్పాటు చేసిన సంస్థలకు వారే అధ్యక్షులు వహించి, స్వయంగా విషయ విశదీకరణ, వివిధ ప్రణాళిక అమలు పరచడం గూర్చిన చర్చలలో స్వయంగా పాల్గొని, ఉత్సాహాన్ని, ఎల్లజాబ్జి శాస్త్రవేత్తలకు ఇచ్చేవారు. ఈనాడు భారతదేశం కొన్ని శాస్త్రీయ విభాగాలలో ప్రథమశ్రేణిలో నున్నది. అనేక ఇతర శాఖలలో అభ్యుదయపథ దేశాలతో సమానంగా ఉంది. ఈ గౌరవమంతా పండిట్ నెహ్రూకే దక్కుతుంది" అని రక్షణ శాఖకు శాస్త్రీయసలహాదారుగావున్న డాక్టరు భగవంతంగారు నిన్నటిరోజున శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో, దక్షిణ భారతంలోని వివిధ కళాశాలల భౌతిక శాస్త్ర అధ్యాపకులకు స్వల్పకాల వేనవి శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

ఈ శిబిరాన్ని యూనివర్శిటీ గ్రాంట్సు కమీషను, మరియు యు. యెస్. ఎ. ఐ. డి. సంస్థల సమిష్టి ఆధ్వర్యంక్రింద నిర్వహిస్తున్నారు. ఇండియాలో నాలుగు యూనివర్శిటీ సెంటర్లలో ఇట్టివి ప్రారంభింపబడుతవి. ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్‌ఛాన్సలరు శ్రీ రామనరావు అధ్యక్షత వహించారు. వివిధ రంగాలలో జరుగుతున్న శాస్త్రీయ పురోభివృద్ధిని, కృషిని ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తెలుసుకోవలసి యున్నదని, లేనిదచో తాము వెనకబడడమే కాకుండా విద్యార్థులవల్ల తమ ధర్మాన్ని పూర్తిగా నిర్వర్తించని వారవుతారని, ఆవిధంగా దేశానికి కూడా జరుగవలసిన మేలు జరుగకపోతుందని అన్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ భౌతిక శాస్త్ర ప్రధానాచార్యులు శ్రీ భీమసేనాచార్లు ఆహ్వానం పలికి స్వల్పకాలిక వేనవి శిక్షణ శిబిరానికి సంబంధించిన ప్రణాళికను, యు. జి. సి. కార్యక్రమమును, శిబిరముయొక్క ప్రాముఖ్యతను వివరించారు.

డాక్టరు భగవంతంగారు తమ ఉపన్యాసంలో కొనసాగిస్తూ ప్రవచనంలో ఏ ప్రధాని కూడా శ్రీ నెహ్రూలాగున శాస్త్రీయ అభివృద్ధికి ఇంత కృషి స్వయంగా చేసినవారు లేరని, వారి మరణం శాస్త్ర అభివృద్ధికే పెద్ద లోటని విచారించారు.

బోధనా విధానాన్నిగూర్చి శ్రీ భగవంతంగారు మాట్లాడుతూ యూనివర్శిటీలు కేవలం సమాచార్ కేంద్రాలుగానో, లేక ఒక విధమైన వస్తువుల తయారీ కార్యాలయాలు మాదిరిగా ఉండకూడదని, విద్యార్థులలోని సజనాత్మక శక్తులను పైకి తీసుకొచ్చుటకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు స్వయంగా చదవడం, అర్థం చేసుకోవడం, స్వతంత్రంగా యోచనకు దోహదకారి కావాలని అప్పుడే ప్రతిభావంతులైనవారు దేశానికి సేవ చేయడానికి తయారు కాగలరు అని కూడా చెప్పారు.

మునిసిపాలిటీలకు గ్రాంటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేకముగా తిరుపతి మునిసిపాలిటీకి రు 1.75 లక్షలు,

దేశంలో విద్యా విధానం పరిశీలన

పక్షం రోజుల్లో కమిషన్ ఏర్పాటు

మద్రాస్, జూన్ 13: దేశములోని విద్యా విధానము గూర్చి పరిశీలించే నిమిత్తము పదిహేనురోజుల్లో ఉన్నతాధికార సంఘం ఏర్పడుతుందని, సభ్యుల యామకము జరగవున్నట్లు కేంద్ర విద్యామంత్రి శ్రీ, యం. సి. చాగ్లా తెల్పుతున్నారు. రెండురోజుల పర్యటన నిమిత్తము శ్రీ చాగ్లా ఇవ్వాళ ఉదయం ఢిల్లీ నుండి బయలుదేరివచ్చారు.

కమిషన్‌లో 16 లేక 17 గురు సభ్యులు ఉంటారని వీరిలో 6 లేదా 7 గురు పదేళ్లకంటె తక్కువ విద్యాభ్యాసం పొందినవారని ఉండగలరని విద్యామంత్రి చెప్పారు.

పశ్చిమజర్మనీ సైన్యం, ఆయుధాల తగ్గింపు

క్రుశ్చేవ్, ఉల్‌బిక్ సమష్టి ప్రకటన

మాస్కో, జూన్ 13: పశ్చిమజర్మనీ సైన్యం పరిమాణాన్ని, ఆయుధసంపత్తిని తగ్గించాలని రష్యా, తూర్పుజర్మనీలు నేడు అభ్యర్థించినవి.

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఉల్‌బిక్ రష్యాలో రెండువారాల పర్యటన ముగిసి సోయెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌తో కలిసివేసిన ప్రకటన నేడు వెల్లడిచేయబడింది. అందులో వారు ఉభయుల పశ్చిమజర్మనీ అయోధ్యత్రితిని అంతర్జాతీయ అధిపత్యంలో వుండవలెనని కోరారుకూడా.

దరాపా అంటలోకి ప్రమాదకరమైన రాజ్యాలు దూరునుగా వ్యవహరించే రాజ్యం పశ్చిమజర్మనీ అని వారన్నారుకూడా.

తూర్పు, పశ్చిమజర్మనీలలో అణ్వస్త్రాలను నిషేధించాలనే ఉల్‌బిక్స్ ప్రతిపాదనను క్రుశ్చేవ్ బలపరిచారు. శాంతి ఒప్పందపు క్రుశ్చేవ్ వైఖరిని శ్రీ ఉల్‌బిక్ బలపరిచారు.

20 మంది కేంద్ర ఉపమంత్రుల నియామకం

ఇద్దరు కాబినెట్ మంత్రుల, ఐదుగురు సహాయమంత్రుల శాఖలలో మార్పులు

శ్రీమతి తారకేశ్వరీసిన్హా మినహాయింపు

న్యూఢిల్లీ, జూన్ 13:

ఇదివరలో ప్రకటించబడిన కేంద్ర మంత్రివర్గంలో ఇద్దరు కాబినెట్ మంత్రులకు, ఐదుగురు సహాయమంత్రులకు కేటాయించిన శాఖలలో కొన్ని మార్పులను రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ఆమోదించినట్లు నేడు రాష్ట్రపతి భవనంనుంచి వెలువడిన ప్రకటన తెల్పుతోంది.

ప్రధానమంత్రి నెహ్రూ రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వానికి 20 మంది ఉపమంత్రులను నియమించినట్లుకూడా ఈ ప్రకటన తెల్పుతోంది.

ఈ ఇద్దరు కాబినెట్ మంత్రులలో ఒకరైన శ్రీ అశోక్‌సేన్ ఇప్పుడు న్యాయ, సాంఘిక భద్రతశాఖలను నిర్వహిస్తారు.

రెండవమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా లంతి తపాలా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖల మంత్రిగా పనిచేస్తారు

సహాయమంత్రులు ఐదుగురులో శ్రీ విద్యా నంద కమర్షియల్ పోర్ట్ విమానశాఖ మంత్రిగాను, శ్రీ కె. రఘురామయ్య పరిశ్రమల శాఖలో సరఫరాల విభాగం మంత్రిగాను, డా. రామ్‌సుభగ్‌సింగ్ రైల్వేల సహాయమంత్రిగాను, శ్రీ ఆర్. ఎం. హజార్నవిస్ విద్యాశాఖలో సాంస్కృతిక వ్యవహారాల విభాగ మంత్రిగాను, శ్రీ ఎ. ఎం థామస్ రక్షణ శాఖలో రక్షణ సామగ్రుల ఉత్పత్తి విభాగం మంత్రిగాను వ్యవహరిస్తారు.

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తమ ప్రభుత్వంలో నియమించదగు 20 మంది ఉపమంత్రుల జాబితాను ఈ సాయంత్రము రాష్ట్రపతికి సమర్పించారు. నెహ్రూ ప్రభుత్వంలో పనిచేసిన ఇద్దరు ఉపమంత్రులకు మినహా మిగతా వారందరికీ ఇందులో స్థానం లభించింది. శ్రీమతి తారకేశ్వరీసిన్హాపేరు, శ్రీ పి. ఎస్. నాస్కార్ పేరు ఈ జాబితాలో లేవు. కొత్తవారి పేరిటి చేయలేదు.

తిరిగి నియుక్తులైన 11 మంది ఉపమంత్రులకు కొత్తశాఖలు ఇవ్వబడినవి.

ఇంతకుముందు ఆహార వ్యవసాయశాఖలో ఇద్దరు సహాయమంత్రులు ఉండేవారు. వారిస్థానే ఇప్పుడు శ్రీయుతులు షనవాజ్‌ఖాన్, డి. ఆర్. చవాన్ ఉపమంత్రులుగా ఉంటారు.

దేశీయాంగశాఖలో శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ఒక్కరే ఉపమంత్రిగా ఉంటారు. శ్రీమతి మరగతం చంద్రశేఖర్ సాంఘికభద్రత శాఖలో ఉపమంత్రిగా ఉంటారు.

ఈ వేళ నియుక్తులైన ఉపమంత్రులు సహా శ్రీ శాస్త్రి మంత్రివర్గంలో మొత్తం 51 మంది సభ్యులు ఉంటారు. వీరిలో కాబినెట్ మంత్రులు 16 మంది, సహాయ మంత్రులు 15 మంది.

ఉపమంత్రులు సోమవారం ఉదయం ప్రమాణస్వీకారం చేస్తారు.

ఆయా ఉపమంత్రులశాఖలు

ఆయా ఉపమంత్రులకు దిగువశాఖలు అప్పగిస్తారు: డా॥ మోనోమోహన్‌దాస్-కాందీకి పునరావాసశాఖ; శ్రీ షనవాజ్‌ఖాన్-ఆహార, వ్యవసాయశాఖ; శ్రీ ఎస్. వి. రామస్వామి-వాణిజ్యశాఖ; శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్-రవాణాశాఖ; శ్రీ బి. ఎస్. మూర్తి-సమాజాభివృద్ధి, సహకారశాఖ; శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రా-దేశీయాంగశాఖ; శ్రీమతి సౌందరం రామచంద్రన్-విద్యాశాఖ; శ్రీ డి. ఆర్. చవాన్-ఆహార వ్యవసాయశాఖ; శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్-సమాచార రేడియో శాఖ; శ్రీమతి మరగతం చంద్రశేఖర్-సాంఘిక భద్రతశాఖ; శ్రీ జగన్నాథరావు-న్యాయశాఖ; శ్రీ శ్యామ్‌నాథ్-రైల్వేశాఖ; డా. డి. ఎస్. రజ-రక్షణశాఖ, శ్రీ దినేశ్‌సింగ్-విదేశీ వ్యవహారాలశాఖ; శ్రీ బిభూతిమిశ్రా-పరిశ్రమలశాఖ; శ్రీ, బి. సి. భగవతి తంతి తపాలాశాఖ; శ్రీ ఎస్. డి. మిశ్రా-నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖ; శ్రీ, పి. సి. సేథీ-ఉక్కు, గనుల; శ్రీ ఆర్. కె. మాలవియా-కార్మిక, ఉద్యోగ సాధకశాఖ, శ్రీ భక్తదర్శి-విద్యాశాఖ.

సూర్పులకు కారణాలు

కొంతమంది మంత్రులు తమకు కేటాయించబడినశాఖల పునర్విభజన కోరారంటూ వార్తలు అలదిన దరిమిలా నేడు ఈమార్పులు ప్రకటించబడినవి.

కొన్నిమార్పులుచేసి అనకశాఖ్రి గూర్చి ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి గత రెండు,మూడురోజులుగా తమసహచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. కాబినెట్ మంత్రులలో, ముఖ్యంగా శ్రీ సత్యనారాయణ సిన్హా పారిశ్రామికశాఖ నిర్వహణకు అయిష్టత వ్యక్తంచేసినట్లు తెలిసింది.

శాఖల కేటాయింపుల విషయంలో నేడు ప్రకటించబడిన మార్పులు సనుసరించి, సాంఘిక భద్రత, కుటీరపరిశ్రమలకు ప్రత్యేక శాఖ అంటూ లేదు. సాంఘిక భద్రత విభాగం కాబినెట్‌మంత్రి శ్రీ ఎ. కె సేన్ ఆధ్వర్యం క్రిందకు మార్చబడింది. కుటీర పరిశ్రమలను బహుశా పరిశ్రమలశాఖే నిర్వహించవచ్చు."

సాంస్కృతిక వ్యవహారాల విభాగం, విద్యాశాఖలో భాగంగాను, సరఫరాల విభాగం పరిశ్రమల శాఖలో భాగంగాను ఉంటాయి.

శాఖల కేటాయింపులలో పునర్వర్గీకరణం ఎందుకు జరిగిందో అధికారులు వివరించటం లేదు.

ప్రణాళికాశాఖలో సహాయమంత్రిగా ఉంటున్న శ్రీ బరిదామ్ జుల్ అర్థికశాఖలో సమన్వయవిభాగం సహాయమంత్రిగా వ్యవహరిస్తారని కూడా నేడు ఇక్కడ ప్రకటించబడింది.

డిప్లొమా స్థాయి సాంకేతిక విద్య

అభివృద్ధికి సూచనలు: మద్రాసులో గోష్ఠి

మద్రాసు, జూన్ 14: డిప్లొమా స్థాయి సాంకేతిక నిపుణులకు తగిన ప్రత్యక్షశిక్షణ లభింపజేసేందుకు పరిశ్రమలకు, సాంకేతిక విద్యాసంస్థలకు మధ్య సన్నిహిత సహకారం ఉండాలనీ, పాలిటెక్నిక్స్ విద్యార్థులకు కనీసం ఆరు మాసాలపాటు పరిశ్రమలలో శిక్షణ లిఖితపూర్వకంగా కోర్సులో అగుమార్పులు చెయ్యాలనీ, నిన్న ఇక్కడ సమాప్తమైన ఒకగోష్ఠి సూచించింది.

సాంకేతిక నిపుణుల వినియోగానికాశాల పరిశోధనా సంస్థ అధ్యక్షుడు మూడు రోజుల పాటు కొనసాగిన ఈ గోష్ఠిలో పరిశ్రమల, సాంకేతిక విద్యాసంస్థల ప్రతినిధులు 300 మందికి పైగా పాల్గొన్నారు.

గోష్ఠిలో కొనసాగిన చర్చలను చేయబడి సమాచారాలను సాంకేతిక నిపుణుల వినియోగానికాశాల పరిశోధన సంస్థ న్యూఢిల్లీ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎ. గోపాలస్వామి, మనుష్య సంపద సర్వేక్షణం ప్రధానాధికారి శ్రీ, కె. ఎన్. సుందరం విస్తృతపత్రికా ప్రతినిధులకు వివరించారు

శ్రీ గోపాలస్వామి నివేదికలు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుపుతూ, డిగ్రీ కోర్సులు నిర్వహించే సాంకేతిక విద్యాసంస్థలలో కంటే డిప్లొమాకోర్సులు నిర్వహించే పాలిటెక్నిక్స్‌లో శిక్షణ సదుపాయాలు బాగా తక్కువగా ఉన్నవనీ, డిప్లొమాకోర్సులు చదివే సాంకేతిక విద్యార్థుల విద్యా ప్రమాణాన్ని, ప్రత్యక్ష అనుభవాన్ని పెంపొందింప జేయుటచే ఈ గోష్ఠిలో ప్రధాన చర్చనీయాంశమైందనీ వివరించారు.

పాలిటెక్నిక్స్ అధ్యాపకులు పరిశ్రమలలో ప్రత్యక్ష అనుభవం పొందినవారై ఉండాలనీ; అప్పుడేవారు పరిశ్రమల అవసరాలు తెలుసుకుని అందుకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థలో ప్రత్యక్ష శిక్షణను ప్రాధాన్యం ఇవ్వగల్గగలారనీ శ్రీ గోపాలస్వామి అన్నారు. అంతేకాక ఈ విద్యా సంస్థలలో శిక్షణ సదుపాయాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఉదారంగా వహించాలనీ విద్యార్థులకు తగు ఆర్థిక సహాయంచేసి, పరిశ్రమలలో ప్రత్యక్ష శిక్షణ సదుపాయాలు కల్పించాలనీ సూచించారు. ఈ సందర్భంలో పరిశ్రమలతోనూ, సాంకేతిక విద్యా సంస్థలతోనూ సంప్రదించి ఒకవిధకార్యక్రమాన్ని రూపొందించాలన్నారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్యా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ఈ గోష్ఠి సూచించిందని ఆయన తెల్పారు.

ఇదివరలో కొన్నిరంగాల సాంకేతిక విద్య చదువుకున్న వారికి వెంటనే తగు ఉద్యోగ సదుపాయాలు లభించినమాట వాస్తవమేనని అంగీకరిస్తూ, ఇది కేవలం తాత్కాలికమే నని శబ్దబుందులేనని, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పలురకాల నిపుణులు కావలసి వస్తారని శ్రీ గోపాలస్వామి చెప్పారు.

సహకారరంగంలో బియ్యం మిల్లులకు ప్రోత్సాహం

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయం: జాయంటు పట్టాల విభజనకు బిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 13:—బియ్యం మర పట్టుటకు సహకార సంఘాలను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నేడు నిశ్చయించింది. ఈవిధ ఎక్కువ భాగము సహకారసంఘాలద్వారా జరిగితే రరలు ఒక స్థాయిలో నిలబడి వుంటాయనే ఉద్దేశ్యముతో ఈ నిర్ణయం జరిగినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

జాయంటు పట్టాల విభజనకు బిల్లు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నేడు జాయంటు పట్టాదారులకు విడివట్టాలు ఇచ్చేందుకు సంబంధించిన ముసాయిదా బిల్లును చర్చించారు. దాదాపు 25 లక్షల జాయంటు పట్టాలు వున్నాయి. ఈ బిల్లు చట్టమైనతరువాత జాయంటు పట్టా భూమిని విక్రయించినప్పుడు కొన్నప్పుడు విక్రయించేవారు ఇద్దరూ కలసివారు విడిగా పట్టాకోసము దరఖాస్తు చేసుకోవలసి వుంటుంది.

తిరుచానూరు పంచాయతీకి రు 25 వేలు వారికి గ్రాంటు మంజూరు చేశారు. మంచినీటి సరఫరా, రోడ్ల నిర్మాణము, ఆరోగ్య పరిస్థితుల అభివృద్ధికి ఈ గ్రాంటు ఉద్దేశించబడింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను జరిగిన మంత్రివర్గ సమావేశములో ఈ గ్రాంటు ప్రతి పంచాయతీకి ఇవ్వాలని నిశ్చయించబడింది.

పథేట్‌లావో ఆరోపణ

హాంగ్, జూన్ 12: అమెరికా సామ్రాజ్యవాదులు, వారిబంట్లు, లావోస్‌లో విష ద్రవ్యాలను విమానాల ద్వారా ప్రయోగించినట్లు, తత్ఫలితంగా 16 మంది లావోషియన్‌లు 50 పశువులు మరణించినట్లు "లావో ప్రజల పథేట్ లావో" రేడియో ప్రకటించినట్లు రాయిటర్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

క్వాలాంపూర్, జూన్ 10. భారత ప్రభుత్వం, కలకత్తా సమీపంలో ఒక కేంద్రంనుంచి మలయా భాషలో ఈ నెలాఖరునుంచి ఒక రేడియో ప్రసారాన్ని ప్రారంభించనున్నదని, మలేషియాలో భారత హైకమీషనరుగా పదవీ విరమణచేస్తున్న శ్రీ కె. శి. పూరి నేడిక్కడ వెల్లడించారు.

ప్రభుత్వ ఉన్నత ఉద్యోగి హత్య

బ్రిటిష్ గయానాలో ఘోర చర్యలు

జార్జిటౌన్, (బ్రిటిష్‌గయానా) జూన్ 12: బ్రిటిష్ గయానా దౌర్జన్యవాదులు నేడు ప్రభుత్వం తంతితపాలాశాఖ శాశ్వత కార్యదర్శి శ్రీ ఆర్థర్ అబ్రహాం ఇంటిలోనికి బాంబును విసరగా, ఆయన, మరో ఆరుగురు పిల్లలు మరణించారు. శ్రీమతి అబ్రహాం కిటికీలోంచి దూకి తప్పించుకున్నారు.

ఇటాగే యునైటెడ్ పోర్టు సెటిలర్ అన్ జార్డిమ్ ఇంటిమీదగూడా బాంబులు విసరబడినాయి.

విధ్వంసకులు నిన్న రెడ్‌క్రాస్ లాటరీ టిక్కెట్లు అమ్మిన స్త్రీలపైబడి వారిని కర్రలతో, సీసాలతో, రాళ్లతో కొట్టారు. ఈఉదంతం విటికా స్క్వేర్ అనేచోట జరిగింది.

పట్టాభిసీతారామయ్య మెమోరియల్ స్కాలర్‌షిప్

బందరు, జూన్ 14: స్వర్గీయ డా. భోగరాజు పట్టాభిసీతారామయ్య స్మారకార్థం 1960 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయబడిన "డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ స్కాలర్‌షిప్" ప్రథమంగా 1963-64 నుండి శ్రీ కొల్లి లజపతిరాయ్ (ఎం. బి. బి. ఎస్. మొదటిసంవత్సరం)కి యివ్వబడుతున్నది. ఈ విద్యార్థి గుంటూరు మెడికల్ కాలేజీలో చదువుతున్నాడు.

నెహ్రూకు స్మారక చిహ్నం

హెవీ ఎలెక్ట్రికల్సు చీఫ్‌ఇంజనీరు సూచన

హైదరాబాద్, జూన్ 13: ఆఫీసువేళకు ముందు ప్రతిరోజూ ఒకగంట "నెహ్రూ గంట" అని చెప్పి పాఠశాలలు, సంఘాలు కేసుల పరిష్కారమునకు వినియోగించడము స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు సముచితమైన శాశ్వత స్మారక చిహ్నమగా వుండగలదని హెవీ ఎలెక్ట్రికల్సు ప్రధాన ఇంజనీరు నేడు హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం వార్షిక సమావేశములో కూటాడుతూ సూచించారు.

FOR SMOOTH WRITING BUY DOCTOR FOUNTAIN PEN
NEW DELUX DESIGN
AVAILABLE AT ALL LEADING STORES.
• EASY FLOW • SMOOTH WRITING • LEAK PROOF • UNBREAKABLE
PRICE Rs. 6/00
MOTIRAM HARKRISHINLAL
223, CUTLERY BAZAR, BOMBAY 3
GRAMS: TWINPEN - PHONE: 33355H

సంతోషం కావాలా?
అద్భుత హాస్య కథలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నిటిని కలిపి సంకలనంచేసిన గొప్ప పుస్తకం వెల రూ. 3-50.
చేతిపనులు: పరిమళాలు, విలాస వస్తువులు బివిధ సువాసనలు ఎవరైనా సులభంగా తయారు చేసే మార్గాలు వెల రూ. 3-50.
జీవిత రక్షణ సూత్రాలు: మీదాంపత్య సుఖజీవితానికి మెలుకువతనము కొరకు గల నీడ కామసూత్రాలు రూ. 3-50. జోస్యులు, శకునాలు, క్రింద ఎడ్రసుకు వ్రాస్తే మీకు కావలసినవి వి.పి. లో పంపబడును
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

పుస్తకములు
కార్డుపేట్ పెట్టుబడిలో పెనిళ్లు, ప్లాస్టిక్ వస్తువులు, సబ్బులు, పాంపెడ్ పేపాలు, చేతి మొదలగు వ్యాపారాలు ప్రారంభించండి. 350 లాభసాటి పరిశ్రమలు మరియు ఒక్కొక్క పరిశ్రమయొక్క సాంకేతిక & రసాయన వివరములు మరియు ప్రదర్శనలనుండి ఎప్పటికి, సహాయము పొందు విధములు వివరించబడినవి. రిజిస్టరైన కుటీరపరిశ్రమల ప్రణాళికలు కలిగిన పుస్తకము ఇదే. వెల రు. 12/- వి. పి. ద్వారా లభ్యము.
Mahalaxmi Book Depot (A-12) Post Box No. 1595. Delhi-6

ఇంజనీరింగు అవకాశములు
Efficient Coaching — Expert Staff
విజయము నిశ్చయం — సరసమైన ఫీజు — పోస్టులు వసతులు కలవు.
1. ఫార్టు యింజనీర్లు కండి: A.M.I.E. (INDIA) EXAMINATIONS నందు స్టూడెంట్‌షిప్ క్లాసులు, ఎ మరియు బి సెక్షన్లు.
2. A.M.I.M.I. (London) or A.M.I.A.I. (India) లో చేరి కార్పొరేట్ ఆటోమొబైల్ యింజనీర్లు కండి.
AUTOMOBILE ENGINEERING లో డిప్లొమా కోర్సు.
ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములకొరకు "డైరెక్టర్, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, 5-ఎ ఎగ్మూర్ హైరోడ్, మద్రాసు-8" వారికి రు. 1/- మనియార్డర్‌ద్వారా లేక నగదుగా చెల్లించి వ్రాయవలెను.

సటరాజ్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్
(మిల్స్: నిర్మల్ పి.ఒ., అదిలాబాదు జిల్లా, ఆంధ్రప్రదేశ్)
రిజిస్టర్డు ఆఫీసు :- 'పుష్కల్' మెయిన్ రోడ్ నెం. 2, శాంతినగరం, హైదరాబాదు-28.
హెడ్ ఆఫీసు :- 3 వ అంతస్తు, ఇండియన్ చేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు-1.
ఇందుమూలమున తెలియజేయడ మేమనగా ఈ కంపెనీయొక్క అసాధారణ సర్వసభ్య సమావేశము 6-7-1964 తేదీన ఇండియన్ చేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు-1 వద్దలి కంపెనీ ప్రధాన కార్యాలయములో క్రింద వివరించిన వ్యవహారములను జరుపుటకు సమావేశమగును.
క్రింద కనబరచిన ప్రత్యేక తీర్మానమును ఆలోచించుటకును, ఉచితముగా మన్నించో, మార్పులతో లేక మార్పులు చేయుకనే ఆమోదించుట.
ఒక్కొక్క షేరు రు. 10/-వంతున 50,000 ప్రిఫరెన్స్ షేర్లు జారీచేసి, కంపెనీ నందావేయబడిన మూలధనమును

నవభారతి గురుకులం
రాజమండ్రి-2.
స్థాపితం: 1940.
ప్రారంభము 15-6-64.
చక్కని మంచి పాఠశాల 6, 7 తరగతులలో ఇంగ్లీషు మీడియం సెక్షన్లు కలవు. ప్రాస్పెక్టస్‌కొరకు వెంటనే వ్రాయండి.
కరస్పాండెంటు.

ఆనాడు "అతివాద" కమ్యూనిస్టుల దుస్సాహస విధానాలను మార్క్సిస్టు సిద్ధాంత మహోపాధ్యాయుడు వి. ఐ. లెనిన్ బహిర్గత మొనర్చి విప్లవోద్యమానికి ఎనలేని సేవ చేశాడు.
ఈనాడు 'అతివాద' కమ్యూనిస్టుల అర్భాటాలనుతెలుసుకోవాలన్నా, వారి చెడు విధానాలనుంచి ఉద్యమాన్నిరక్షించాలన్నా తప్పక చదవండి.
"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం
రు. 1-75 —వి. ఐ. లెనిన్
ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాద్.

ట్రక్కులు, లారీలు
కార్లు మరియు మోటారుసైకిళ్లు
వేలం అమ్మకము
దిగువ తెలిపిన ఎం.టి. బండ్లు బహిరంగ వేలములో అమ్మబడును.
మోటారు సైకిళ్ళు:— ఏరియల్, నార్టన్, బి.ఎస్.ఎ., మేచ్‌లెస్ మరియు ట్రయంఫ్. ... 183 నెంబర్లు.
15 cwt గల ట్రక్కులు — ఫోర్డు మరియు చెవర్‌లెట్. ... 11 నెంబర్లు.
3 టన్నుల లారీలు:— ఫోర్డు, చెవర్లెట్, బెడ్‌ఫోర్డ్, ఆస్టిన్, లేలాండ్ మరియు డాడ్జ్. ... 71 నెంబర్లు.
5 cwt గల కార్లు విల్లీస్:— ... 3 నెంబర్లు.
ప్యాసింజర్ కార్లు:— హింద్. చెవర్‌లెట్, డాడ్జ్, స్టాండర్డ్, ఆస్టిన్ 23 నెం.
తేదీ, కాలము: 1964 జూన్ 22 & 23 వ తేదీ ఉ॥ 10-30 గంటలు.
వేలము జరుపబడు చోటు: ఎక్విప్‌మెంట్ అండ్ వెహికల్స్ డిపో, అగ్రం, బెంగుళూరు.
కేటలాగు, అమ్మకపు షరతులు వేలపుదారులైన మెస్సర్స్ ముర్రే & కో., 5, తంబుచెట్టివీధి, మద్రాసు-1 వారి నుండి పొందవచ్చును.
వేలము తేదీకి రెండు రోజులకు ముందునా స్టోర్సులను, అవి వుంచబడిన ఆఫీసర్లనుమరల్పి తనిఖీ చేసుకొనవచ్చును.
డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ & డిస్‌పోజల్స్,
10, మౌంట్ రోడ్, మద్రాసు-2.
DA 64/104

దక్షిణ రైల్వే
విజయవాడ డివిజన్ — ఎలెక్ట్రికల్ బ్రాంచి
టెండరు నోటీసు నెం. B/E/64/1
డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, విజయవాడవారిచే ఈ క్రింద కనుబరచిన పనులుచేయుటకు లైసెన్సు పొందిన కంట్రాక్టరునుండి సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	టెండరు నెంబరు	పనిపేరు	పని నుమారు విలువ	చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము
			రు.	రు.
1.	B/E/64/1	విజయవాడ. టైపు I — పాత టైప్ స్టాఫ్ క్వార్టర్లుకు ఎలెక్ట్రిఫికేషన్ ఏర్పరచుట. 178 యూనిట్లు.	30200	755
2.	B/E/64/2	విజయవాడ: టైపు I—కొత్త టైపు స్టాఫ్ క్వార్టర్లుకు ఎలెక్ట్రిఫికేషన్ ఏర్పరచుట. 48 యూనిట్లు అప్ యార్డు కాలనీవద్దను, మరియు సత్యనారాయణపురం రైల్వే కాలనీవద్ద టైపు II 36 యూనిట్లు.	20400	510

గమనిక:—
1. టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ: 6-7-64 సా॥ 3 గం.
2. ఎర్నెస్టు సొమ్ము డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ లేక చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు వారికి చెల్లించుటకు ఆఖరు తేదీ } 7-7-64 మ॥ 12 గం.
3. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ: 8-7-64 మ॥ 2 గం.
4. టెండర్లు తెరువబడు తేదీ: 8-7-64 మ॥ 3 గం.
టెండరు ఫారములు (ఇతరులకుమార్చ వీలుకానివి) కావలసినవారు డివిజనల్ పేమాస్టర్, దక్షిణరైల్వే, విజయవాడ వారికిగాని లేక ఈ రైల్వేమీది యే స్టేషను మాస్టరుకుగాని వ్రతి టెండరు ఫారము ఖరీదు క్రింద రు. 5-10 సేల్సుటాక్సులో సహా చెల్లించి పొందిన రశీదు దాఖలుపరిచి, డివిజనల్ సూపరింటెండెంటు (ఎలెక్ట్రికల్), దక్షిణ రైల్వే, విజయవాడ ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితిలో గాని వాపసు యివ్వబడదు. ఇతర వివరములు టెండరు ఫారములో చూడవచ్చును.
విజయవాడ, 6 జూన్, 1964. } డివిజనల్ సూపరింటెండెంటు

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.
(స్థాపితం: 1907)
రిజిస్టర్డు ఆఫీసు:
ఇండియన్ చేంబర్ బిల్డింగ్స్, ఎస్‌ప్లనేడ్, మద్రాసు-1

అధికారము పొందిన మూలధనం	రు.	1,00,00,000
కుంద వేయబడిన మూలధనం	రు.	88,60,000
చెల్లింపబడిన మూలధనం	రు.	88,46,215
షేరు ప్రీమియం	రు.	14,57,300
రిజర్వు నిధులు	రు.	78,34,584
డిపాజిట్లు (31-12-'63)	రు.	49,88,26,272

చైర్మన్:
డాక్టర్ రాజా సర్ M. A. ముత్తయ్య చెట్టియార్ ఆఫ్ చెట్టినాడ్, B.A., D.Litt. M.L.C.
ఇతర డైరెక్టర్లు:
డాక్టర్ P. V. రాజమన్నార్, D. Litt. L.L.D. M.L.C.
శ్రీ T. వెంగల్రావయ్య, B.A., B.L. M.P.
రావ్‌బహదూర్ T. S. కదిరేశ ముదలియార్, B.A.,
కుమార రాజ M. A. M. ముత్తయ్య చెట్టియార్ ఆఫ్ చెట్టినాడ్, B.A.,
శ్రీ O. M. SP. L. M. మెయ్యప్ప చెట్టియార్
రామ్‌దాస్ పురుషోత్తందాస్
శ్రీ D. C. కొఠారి
శ్రీ K. కొలమబ్రహ్మణ్య అయ్యర్, B.A., B.L. M.L.C.
శ్రీ L. అళగనుందరం చెట్టియార్
శ్రీ P. V. R.M. శుకందయిన్ చెట్టియార్
శ్రీ A. నాగప్ప చెట్టియార్
సెక్రెటరీ: G. S. సుందరం
ELEGANT/207

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747 Hyderabad: 42703.

అనువంశికమైన భారతీయ హస్తకళా నైపుణ్యం

ఆర్జనకు అదనపు ఉపాధి: కేరళ ఎంపోరియం సభలో భక్తవత్సలం హితవు

మదరాసు, జూన్ 13: సరిపాలనా సౌలభ్యం కోసం మదరాసు, మైసూరు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్‌లు వేరువేరు భాషా రాష్ట్రాలుగా ఏర్పడ్డప్పటికీ, దాక్షిణాత్య సంస్కృతి యీ నాలుగు రాష్ట్రాలను ఏకం చేస్తున్నదనీ, కళాభిరుచులలోకూడా తారతమ్యం ఏదీ లేదనీ మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం.భక్తవత్సలం, నిన్న సాయంత్రం, ఇక్కడ పూనమల్లి హైరోడ్డులో నూతనమార్కెట్‌కు అభి ముఖంగా ఏర్పాటుచేయబడిన కేరళ ప్రభుత్వ ఎంపోరియమ్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ సెలవిచ్చారు.

ముఖ్యంగా మద్రాసు, కేరళ, రాష్ట్రాల మధ్య అధిక అనుబంధం ఉన్నదంటూ ఈ ఉభయ ప్రభుత్వాలు పరస్పర ఆర్థిక ప్రయోజనాల అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేయవచ్చునని ఆయన సూచించారు.

వివిధ రాష్ట్రాల మధ్య సహకార సామరస్యం నెలకొనవలసిన ఆవశ్యకతను ప్రస్తావించి నేటి పరిస్థితులలో దేశమే ప్రత్యేకంగా నిలబడలేనప్పుడు రాష్ట్రాలు ఏకాకిగా మనగలగటం అసాధ్యమన్నారు.

భారీ పరిశ్రమలు ఒక పరిమితి సంఖ్యలోమాత్రమే ప్రజలకు జీవనోపాధి కల్పించగలవనీ, యిక వ్యవసాయం, సంవత్సరం పొడుగునా పూర్తి జీవనోపాధి చూపించలేదనీ, కుటీర పరిశ్రమలు, చేతి పరిశ్రమలు ఇంకా ఇతర లఘు పరిశ్రమలు ప్రజలకు నిత్యము పని కల్పించటం మాత్రమే కాకుండా వారి ఆర్జనకు కొంత అదనంగా సంపాదించి పెట్ట గలదని ముఖ్యమంత్రి చెప్పారు.

అనువంశికమైన ప్రతిభ, నైపుణ్యము, మనకు అమూల్యమైన ఆస్తిపాస్తులుగా ఆస్తిపాస్తులుగా ఆయన అభివర్ణించారు. కేరళ ప్రజల హస్తవాతురిని ఆయన ప్రస్తుతించారు.

కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె.ఏ.దామోదరమీనన్ ముఖ్యమంత్రికి, తదితర అతిథులకు ఆరంభంలో స్వాగతం చెప్పుతూ నేడిక్కడ ప్రారంభించబడిన ఎంపోరియమ్ హస్తశిల్పకళా— ద్వారా కేరళ హస్త కళా వస్తువులను ప్రచారంలోకి తీసుకురావటానికి ఉద్దేశించబడ్డదన్నారు. రాష్ట్రంలో ఈ విధమైన ఎంపోరియమ్‌ను స్థాపించం ఇదే ప్రథమమనీ, రెండవ దానిని తమ రాష్ట్రానికి సరసన ఉన్న కోయంబత్తూర్‌నద్ద త్వరలో ప్రారంభించదలచామనీ శ్రీ మీనన్ తెలియజేశారు.

ఈ సందర్భంలో మదరాసు ప్రభుత్వం అన్నివిధాలా సహకరించినందుకు కృతజ్ఞత తెలిపారు.

కేరళ పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ శ్రీ జె.డి. ఏసుదాసన్ వందన సమర్పణ చేశారు.

ఈ హస్త కళా వస్తువులను ఎరేగా కొనటం ద్వారా కేరళలోని గ్రామీణ ప్రజలకు జీవనోపాధి సర్దించవలసినదిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసులో చేరిన పి.ఎస్.పి.సభ్యులహోదా

బహుశా ఈ నెలాఖరున కార్యనర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 12. కొత్తగా కాంగ్రెసులో చేరిన పెద్దకటి ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుల స్థానాన్ని నిర్ణయించటానికి కాంగ్రెసు కార్యవర్గం ఈ నెలాఖరున కాని జూలై మొదటి వారంలోకాని ఇక్కడ సమావేశమవుతుందని అనుకుంటున్నారు.

కాంగ్రెసు కార్యవర్గం ఆలోచించే ఇతర విషయాలలో ఆనీతి నిరూపణకు సంబంధించిన సంరాసం సంఘం నివేదిక మద్య నిషేధానికి సంబంధించిన టేక్‌చంద్ సంఘం నివేదిక, ధరల సమస్య ఉండవచ్చును.

ఈ కొత్త సభ్యులు సరాసరి పార్టీ సమర్ధ సభ్యులుగా తీసుకోవటంలో కష్టమేమీ ఉండదని కాంగ్రెసు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇదివరలో కాంగ్రెసులో ఫార్వర్డ్‌బ్లాకు సభ్యులు మరికొందరు చేరినప్పుడు ఇటువంటి నిర్ణయాలనే తీసుకున్నారు.

కొత్త వారిలో కొందరిని అఖిల భారత కాంగ్రెసు సంఘానికి, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలకు ఎన్నుకోవచ్చునుకూడా.

పార్టీ నియమాల ననుసరించి కొత్తగా చేరిన ప్రతి సభ్యుడు ప్రాథమికసభ్యునిగా రెండేళ్ళు పనిచేస్తేనేకాని సమర్ధ సభ్యత్వానికి అర్హుడు కాడు.

నిన్న శ్రీ అశోక్‌మెహతా వర్గానికి చెందిన సుమారు నూరు మంది ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులు కాంగ్రెసులో చేరారు. మరికొంతమంది త్వరలో చేర్తారని అనుకుంటున్నారు.

రాజ్‌నారాయణ్ సూచన

కాంగ్రెసులో చేరిన పి.ఎస్.పి. శాసన సభ సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చి తిరిగి ఎన్నికకు నిలబడాలని సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రాజ నారాయన్ నేడు లఖ్‌నౌలో పత్రికా గోష్ఠి సల్పుతూ సూచించారు. వారావిధంగా చేయకపోతే వారు ఏ టిక్కెట్లపై ఎన్నికైనారో ఆ పార్టీకి, హోదాలను వంచించిన వారవుతారని ఆయన అన్నారు.

పి.ఎస్.పి. కార్యకర్తలను కాంగ్రెసులోకి పట్టి లాగుతూ గత సర్వ ఎన్నికలలో రాజకీయ సన్యాసం చేసుకున్న సత్ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తున్నారని శ్రీ రాజ నారాయన్, శ్రీ రామరాజు, శ్రీ గుర్జారీలాల్ నందాలను నిందించారు.



మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ ఇటీవల భారత టెక్నాలజీ సంస్థలో అంగీకల వినియోగ పరిశోధనాసంస్థ (న్యూఢిల్లీ) సాంకేతిక విద్యారంగములో పరిశ్రమలు సంస్థలమధ్య సహకారము విషయకమైన గోష్ఠిని ప్రారంభించాడు. డా॥ మొదలియార్ ప్రారంభోత్సవంలో ఉపన్యసిస్తున్నారు.

జాతీయవాదులకు శిక్షలు: దక్షిణాఫ్రికా దుశ్చర్య

భద్రతామండలిలో పలువురి ఖండన: అగ్రరాజ్యాలకు డిమ్మీమినన్ విజ్ఞప్తి

సమితికార్యాలయం, జూన్ 13: దక్షిణాఫ్రికా రివోనియా కేసులో నెల్సన్ మండేలాకు మరో ఏడుగురు నాయకులకు యావజ్జీవ కారాగార వాసశిక్షలు విధింపబడినందుకు నిన్న ఉదయం భద్రతామండలిలో పలువురు ప్రతినిధులు తమ నిరసన తెలియచేశారు. న్యాయమూర్తి క్వార్టస్ డివెట్ ఈ ఎనిమిది మంది నాయకులు విద్రోహచర్యలు సాగించారని, ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి కుట్ర పన్నారని తమ తీర్పులో పేర్కొన్నారు.

నేటి ఉదయం భద్రతా మండలిలో మాట్లాడిన ప్రతినిధులలో శ్రీమతి లక్ష్మీమీనన్ ఉన్నారు. దక్షిణాఫ్రికాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితి దృష్ట్యా వర్ణ వివక్షణా వ్యతిరేకులు హింసాకాండలకు పూనుకోవటం సమర్థనీయమనే అంగీకరించవలసి వస్తున్నదని ఆమె అన్నారు. దక్షిణాఫ్రికా ఈ జాతీయ వాదులకు క్షమాభిక్ష నివ్వాలనికోరే భద్రతా మండలి తీర్మానంలో పాశ్చాత్య రాజ్యాలు చేరనందున ఆమె తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా మూడు అగ్ర రాజ్యాలు మండలిలోని అధిక సంఖ్యాకుల పక్షాన చేరి దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై తగు చర్యలను తీసుకుని అక్కడ ఉన్న 130 లక్షల మందికి న్యాయం జరిగేట్లు చూడాలని ఆమె కోరారు.

మండలిలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి తాము ఇష్టంగోష్ఠి సంప్రతింలను జరుపుతున్నారు. కొన్ని ఆఫ్రికన్ రాజ్యాలు దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించాలనికోరే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిబ్బుబడుతున్నాయి. ఆంక్షల విధింపు సమస్య పరిశీలించి దీనంబరు నాటికి మండలికి నివేదించటానికి ఒక సంఘాన్ని నేయాలంటున్నది నార్వే. ఈ తీర్మానాన్ని గూర్చి నార్వే ప్రకటం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

మండలి తిరిగి సోమవారంనాడు సమావేశమవుతుంది. శ్రీమతి లక్ష్మీమీనన్ నేటి రాత్రి విమానంలో భారత్‌కు బయల్దేరుతున్నారు.

నోబుల్ బహుమతిని పొందిన ఆల్బర్ట్ లూతూరి దక్షిణాఫ్రికా జాలీయవాదులకు విధించబడిన శిక్షలను గూర్చి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీమతి మీనన్ తమ ప్రసంగంలో దక్షిణాఫ్రికా ప్రజలు, ప్రపంచం న్యాయాన్ని కోరుకున్నప్పుడు రాముకూడా వారితోపాటు శ్రుతి కలుపకపోతే భారత ప్రతినిధివర్గం తన విధిని తప్పినట్లవుతుందని అన్నారు.

న్యాయ విచక్షణకు దూరమైన దక్షిణాఫ్రికా

ఆల్బర్ట్‌లూతూరి ప్రకటనలో ఇలా ఉన్నది. "దక్షిణాఫ్రికా న్యాయానికి, వివేకానికి దూరమైనది." వీరికి ఇట్టి కఠిన శిక్షలు విధించుటలో వారి స్థానంలో వచ్చే నాయకులు మరికొంత ద్వేషం, కసితో వ్యవహరిస్తారని ప్రకటన తెల్పింది. ఈ ప్రకటనను మండలిలో మొరాకో ప్రతినిధి శ్రీ సిదిబాబా చదివారు.

నెల్సన్ మండెలా, మరో ఏడుగురికి క్షమాభిక్ష ఇవ్వాలని నేడు రచయిత, దక్షిణాఫ్రికా లిబరల్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అలెన్‌పాటన్ దక్షిణాఫ్రికా సుప్రీంకోర్టును కోరారు. న్యాయమూర్తి ఇంకా శిక్షలను ప్రకటించకముందు అయన ఈ అభ్యర్థనను చేశారు.

ఈ శిక్షలు "స్వతంత్ర ఆఫ్రికా ప్రజలు, సమితికి ఒక మచ్చ" అని సమితిలోని ఆఫ్రో ఏషియా వర్గం అభ్యర్థించగా వ్యవహరిస్తున్న లూయాన్‌రకోటోమాలాన్గా(మదగాస్కర్) నేడు పత్రికా గోష్ఠిలో అన్నారు.

నెల్సన్‌మండెలా ప్రభృతుల విడుదలకు అన్ని ప్రభుత్వాలు, సంస్థలు శక్త్యనుసారం కృషి చేయాలని ఆయన కోరారు.

పచ్చేవారంలో థాంట్‌కు అంతర్జాతీయ విజయం

ఈ విషయమై సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్‌కు అంతర్జాతీయ పిటిషన్‌ను సమర్పించటానికి కేప్‌టౌన్ మాజీ ఆర్చిబిషప్ డాక్టర్ జాన్ ది బ్లాంక్ వచ్చేవారం న్యూయార్కు వెళ్లనున్నట్లు నేడు లండన్‌లో ప్రకటించబడింది.

ఈ పిటీషను గత అక్టోబరులో సమితి సర్వసభ్య సమావేశం, రివోనియా కేసును ఉపసంహరించి, రాజకీయ ఖైదీల నందరినీ విడిచిపెటాలని దక్షిణాఫ్రికాను కోరుతూ చేసిన తీర్మానాన్ని బలపరుస్తుందని ఈ దక్షిణాఫ్రికా రాజకీయ ఖైదీల విడుదలకు ఏర్పాటైన ప్రపంచ ఉద్యమం తాలూకు కార్యదర్శి శ్రీ జెరెమీఫోర్బ్ పత్రికా గోష్ఠిలో అన్నారు.

నేడు జోహాన్స్‌బర్గ్‌లో విద్రోహ చర్యలు చేసినందు తీర్మానింపబడిన ముగ్గురు ఆఫ్రికన్లకు 12 ఏళ్ల కారాగారవాస శిక్షను, మరొకరికి ఎనిమిదేళ్ల జైలు శిక్షలను విధించారు.

ఆస్పత్రి పెడ కూలి ఆర్గురి మరణం

బొంబాయి, జూన్ 13:—బొంబాయి శివార్లలో వున్న బండ్రాలో భాభా ఆస్పత్రి ఒక పెడ కూలి ఆర్గురు మరణించారు. వీరిలో 5 గురు పిల్లలు.

నిన్న అంతా బొంబాయిలో వర్షం కురిసింది. అతర్వాత నేడు ఈ ఆస్పత్రి భవనం ఇట్లా ఒక పెడ కూలింది.

కార్పరేషన్ ఎన్నికలకు కాంగ్రెసు ప్రణాళిక

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13: మునిసిపలు కార్పరేషన్‌కు ఈ నెల 28 న జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చవలసిందిగా రాజధానిపౌరులకు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్పరేషన్‌లోని కాంగ్రెసు సభ్యులు నగరము అభివృద్ధికి, పన్ను చెల్లించే వారికి ఎక్కువ సౌకర్యాలు కల్పించుటకు కృషిచేయగలరని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

నిన్నసాయంత్రము గాంధీభవన్‌లో కార్పరేషన్ ఎన్నికల సందర్భమున నగర కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను విడుదలచేశారు.

నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యర్ర సత్యనారాయణ ముఖ్యమంత్రికి స్వాగతము చెప్పారు. మునిసిపలు వ్యవహారాల మంత్రి శ్రీ ఆలంపాటి వెంకట్రామయ్య, కార్మిక రవాణాశాఖల మంత్రి శ్రీ టి. వి. గురుమూర్తి హాజరయ్యారు.

ప్రారంభములో ముఖ్యమంత్రి పదినంవత్సరాలుగా కాంగ్రెసువారిని ఎన్నుకొని ఆ మహాసంస్థపైదల విశ్వాసము వుంచుతున్నందుకు రాజధాని పౌరులను అభినందించి ఈసారికూడా అందుకు భిన్నంగా జరుగదని ఆశిస్తున్నామన్నారు.

రు 175 కోట్ల బృహత్ ప్రణాళికా గూర్చి ప్రస్తావించి అందరివారిగా ఆ ప్రణాళికను అనులుబరుపదలచినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

రాజధాని పరిసరాల్లో భారీపరిశ్రమలు ఏర్పడుతున్నందున నీటిసరఫరా ఇబ్బందులను తొలగించడము అవసరమనీ, మురికివాడల నిర్మూలన, నిరుద్యోగ నివారణకూడా అత్యంత అవసరమైన కార్యక్రమాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. మురికివాడల నిర్మూలనకు ప్రభుత్వము రు 10 లక్షలు కేటాయించినట్లు, మంజీరా నీటిసరఫరకు నిర్దిష్టకార్యక్రమం పథకము పూర్తి అవుతుందని కూడా ఆయన చెప్పారు.

నిఘా సంఘం

ఎన్నికల్లో కాంగ్రెసుపై బురుగుబడి పోటీచేసే అభ్యర్థులకు అనుకూలముగా ప్రచారముచేసే అభ్యర్థుల చర్యలను గమనించుటకు ఒక నిఘా సంఘమును ఏర్పాటుచేశారు. సభ్యులు వేద ప్రకాష్ దుపాజ్, రాజలింగయ్య, యల్. నారాయణ్ ఈ సంఘం సభ్యులు.

నామినేషనులు వేసి అధికార కాంగ్రెసు అభ్యర్థులలో పోటీనుండి విరమించుకొనని కాంగ్రెసువారిపై చర్యతీసుకుంటుంద్వారు.

ఆహ్లాదకరమైన చల్లని తాజాతనానికి
కోల్గేట్ మెంథోలేటెడ్ షేవింగ్ క్రీంతో నిత్యం గడ్డం గీసుకోండి!



మంచి హోదాకూ, హుందాతనానికీ, కోల్గేట్ మెంథొలేటెడ్ షేవింగ్ క్రీం వింత శోభ సమకూరుస్తుంది. మెంథాల్ కలియడం మూలంగా, కోల్గేట్ మొక్కు చల్లని మీగడలాంటి నురుగు. గడ్డాన్ని మెత్తగాచేసి, నున్నగా గడ్డంగీసుకొనడానికి అనువుగా చర్మాన్ని సిద్ధపరుస్తుంది. కేవలం కోల్గేట్ మాత్రమే. ఆహ్లాదకరమైన, చల్లని, తాజాతనాన్నీ, నున్నని గడ్డాన్ని మీకు యివ్వగలదు.

మరింత పొదుపు కోసం గడ్డంగీసుకొనడంతో పాటుపుకు కోల్గేట్ షేవింగ్ స్టిక్ ప్రత్యామ్నాయించండి.

ఇదిగో మధురిన్



దివ్యముగా చక్కెరకు బదులుగా వాడవచ్చును.
మాత్రరూపములో కేలరీలు లేకుండా తీపిదనము నిచ్చును.

ఈ క్రింది వారికి ప్రత్యేకముగా సిఫారసు చేయబడింది:
ఏ కారణము వల్లనైనా "చక్కెర వద్దండి" అనువారికి ఆహారము తగ్గించుకొనువారికి మరియు లిమికాల్ వాడువారికి తక్షణము పూర్తిగా కరగిపోవును.
- ఒక మాత్ర ఒక టి చెంచాడు చక్కెరకు సమానము.
- ఖరీదు తక్కువ
- అత్యుత్తమమైన ఉత్పత్తి.
- యు. ఎస్. పి. మరియు బి. పి. స్టాండర్డ్‌లను అనుసరించి వుండును.

సారాభాయ్ కెమికల్స్
shilpi SC. 96 Tel

అయాచితమైన యోగ్యతా పత్రములు తెలుపునది;
ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్ల బాధను మరియు దంతక్షయమునుపోగొట్టును
★ ఈ యోగ్యతా పత్రములను జార్జి మేసర్స్ అండ్ కం, లి., వారి, ఏలీసీనులోనైనా చూడవచ్చును.

1943లో పచ్చము మరియు పార్శ్వపు కత్తెర పళ్లు—పై దవడని, క్రింది దవడని కూడా—కదులుచూ దృఢముగా లేకుండా వుండెను, నిజంగా అవి తీసి వేయుదలపంచినవే అనుకున్నాను. 1943లోనే, ఒకవారు మీ 'ఫోర్‌హాన్స్' చికిత్స నాకక్షబడింది. దాని విరువని సహచారివలె నేను వాడనారంభించితిని. మీ 'ఫోర్‌హాన్స్' నాపళ్లను రక్షించి వాటిని గట్టిగాను, దృఢంగాను వుంచినవని ఇప్పుడు నేను ఆమోదపరంగా చెప్పుచున్నాను. పళ్ల దోము కొనే సాధన వారుకలో నాపళ్లపంక్తి గింపిన సవాలు, అనేక మంది పళ్లే అనుసరించాడు.
ఎస్. జె. బొంబాయి.

ముప్పది యేళ్ల క్రితం ప్రచారమంగా నన్ను 'ఫోర్‌హాన్స్' ఆకర్షించింది. అప్పట్లో నాకు నిరంతరం పనుచిగుళ్ల బాధ కలుగుచుండేది—పనుచిగుళ్ల మెత్తలడి ఎదతెగక నెత్తురు కారుచుండేది. అనేక చికిత్సలు, టూత్ పేస్టులు వాడి చూచిన తరువాత 'ఫోర్‌హాన్స్' 'పరీక్షగ్రహ్య' అనే ప్రచారమును చూచితిని. ఎంతో ఆపుకొని 'ఫోర్‌హాన్స్' 'పనుచిగుళ్ల బాధను పూర్తిగా నివారించగల చికిత్స అని తోచింది. ఫోర్‌హాన్స్ పనుచిగుళ్లను గట్టిపరచింది. పనుచిగుళ్లు నెత్తురు కారుట లేక మెత్తలనే చిన్నవి కనిపించనేలేదు.
జ. ఆర్. ఇ. గోదావరి జిల్లా.

ఉచితం.దంతసాధన గురించి సచిత్ర చిన్న పుస్తకం.
పనుచిగుళ్ల బాధలు, దంతక్షయం గురించి ఎక్కువ వివరాలు మీరు తెలుసుకోగోరేయడం, ఒక ప్రతి చిన్న పుస్తకం (ఇంగ్లీషులో) "CARE OF THE TEETH AND GUMS" కోసం నేరే వ్రాయండి. తపాలా ఖర్చుల నిమిత్తం 15 న.పై. తపాలా బిళ్లలను పంపండి; డిపా. ఆర్-3, మేసర్స్' లెండర్ అర్యయిపర్ బ్యూరో, పోస్టు బ్యాగ్ నెం. 10031, బొంబాయి-1.

(. . . మరియు సంపూర్ణ సమ్మేళన నిమిత్తం, వాడండి—
ఫోర్‌హాన్స్ ద్విగుణచర్యగల టూత్ బ్రష్ వాడండి
★ మీ పనుచిగుళ్లను మెల్లగా రోమ బ్రష్ ఇది ఒక్క
★ మీ పళ్లను శుభ్రపరచుటకూడా)
B. 29 TEL